DATE: 03-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 29
పేజీలు - 08
వెల: రూ 5/-

మంగళవారం 03 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ఉపాధికూలీలకు అండగా ఉంటాం
వారికి వచ్చే డబ్బులు ఇచ్చేలా చేస్తాం

5లో




ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్
15 నియోజకవర్గాల్లో అదనంగా 15సెంటర్లు

5లో

## పవిత్రతకు ప్రతిరూపం రంజాన్

### నియమ బద్ధమైన జీవితానికి ప్రత్యక్ష రూపం



పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రతక్ష్య ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి పవిత్రమైన ఈ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన

- మిగతా 2లో



# భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షానే

## రష్యా- ఉక్రెయిన్ యుద్ధంలో విజేతలు ఉండరు

- ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా చమురు ధరలు పైపైకి
- యుద్ధంతో ప్రపంచమంతా ఇబ్బందులు ఎదుర్కొంటుంది
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ప్రధాని మోడీ మూడ్రోజుల ఐరోపా పర్యటన
- జర్మనీలో మోడీకి ఘనంగా స్వాగతం
- జర్మనీ ఛాన్సలర్‌తో ప్రధాని మోదీ భేటీ

న్యూఢిల్లీ,మే2: రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరని, అందరూ నష్టపోతారని మోదీ అన్నారు. భారత్ మాత్రం శాంతి పక్షానే నిలుస్తుందని పునరుద్ఘాటించారు.
" రష్యా- ఉక్రెయిన్ యుద్ధంలో ఏ ఒక్కరూ విజేతలు కారు. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఆహార ధాన్యాలు, ఎరువుల కొరత కారణంగా ప్రపంచమంతా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ ప్రభావం అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలపై అధికంగా ఉంటుంది. ఏది ఏమైనా భారత్ మాత్రం శాంతి పక్షమే నని ప్రధాని అన్నారు. మూడు రోజుల ఐరోపా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం జర్మనీ చేరుకున్నారు. రాజధాని బెర్లిన్‌లో ఆ దేశ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యానికి ప్రోత్సాహకాలతో పాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. 6వ ఇండియా- జర్మనీ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ (ఐజీసీ)లో ఒలాఫ్ స్కోల్జ్‌తో కలిసి మోదీ పాల్గొన్నారు. ప్రధానితో పాటు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా ఉన్నారు. బ్రాండన్‌బర్గ్ విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆ సమయంలో భారతీయ సంతతికి చెందిన ప్రజలు ప్రధాని మోదీతో ముచ్చటించారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు .ఆ తర్వాత అక్కడికి వచ్చిన చిన్నారులతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించారు. ఓ బాలిక ప్రధానికి చిత్రపటాన్ని బహూకరించింది. ప్రధాని తనకు ఆదర్శమని తెలిపింది.

- మిగతా 2లో

### ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి రంగంలో

# భారీ పెట్టుబడులు

### పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### రేడియంట్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌లో మరో నూతన ప్లాంట్

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, సబిత



రంగారెడ్డి,మే2: ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి రంగంలో రాబోయే పదేండ్లలో రెండున్నర లక్షల కోట్ల ఆదాయం, 16 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు ఉన్నందునే ఇది సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల

- మిగతా 5లో

## ఓయూ కేంద్రంగా వేడెక్కిన రాజకీయం

- పోటాపోటీగా విద్యార్థుల ప్రదర్శనలు
- భారీగా మొహరించిన పోలీసులు
- రాహుల్ సభకు అనుమతి నిరాకరణపై మండిపాటు
- వీసీ రాజకీయ ఒత్తిడికి తలొగ్గారన్న రేవంత్
- గాంధీభవన్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- ఓయూలో అనుమతి నిర్ణయం విసిదే
- స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్,మే2: రాష్ట్రంలో రాహుల్ టూర్ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతు న్నాయి. ముందస్తు అరెస్టులకు నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎస్‌యు ఆందోళనకు

- మిగతా 2లో

## కోవిడ్ టీకా కోసం ఒత్తిడి చేయొద్దు


### దుష్పరిణామాలపై డేటా విడుదలకు ఆదేశం



న్యూఢిల్లీ,మే2: కోవిడ్ టీకా వేసుకోవాలని ప్రజల్ని వత్తిడి చేయవద్దు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ప్రస్తుతం జరుగుతున్న వ్యాక్సినేషన్ విధానం అసంబద్ధంగా ఉందని అనలేమని సుప్రీం తెలిపింది. కోవిడ్19 వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి కేంద్రం డేటాను రిలీజ్ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొన్నది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు

- మిగతా 2లో

## ప్రజానాడి





## అరెస్టులు, నిర్బంధాలతో నియంత్రించలేరు

### రాహుల్ ఓయూలో పర్యటించి తీరుతారు

### అదేరోజు చంచల్‌గూడ జైలులో విద్యార్థులును పరామర్శిస్తారు

### ములాఖత్‌కు జైలర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన రేవంత్ తదితరులు



హైదరాబాద్,మే2: అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ప్రభుత్వం నియంత్రించ లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ పర్యటన కోసం ప్రజాస్వామ్యయుతంగా అనుమతి కోసం ప్రయత్నించిన ఎన్ఎస్‌యూఐ నేతలను అరెస్టు చేయడంపై రేవంత్ మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాహుల్ గాంధీ ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు చంచల్‌గూడ కారాగారాన్ని సందర్శిస్తారని తేల్చిచెప్పారు. ఈనెల 7న అరెస్టు అయిన ఎన్ఎస్‌యూఐ నేతలను కలుస్తారని ప్రకటించారు. ములాఖత్‌కు సమయం ఇవ్వాలని జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌ను కాంగ్రెస్ నేతలతో కలిసి వినతిపత్రం అందించారు. ఓయూకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిలదీస్తారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఓయూలో యూజీసీ నిధులు సరిగా వినియోగం అవుతున్నాయా.. ఓయూలో నియామకాలు సరిగా జరుగుతున్నాయా లేదా అని రాహుల్ తెలుసుకుంటారన్నారు. తెలంగాణ రైతులకు అండగా

- మిగతా 2లో

## అల్ప సంఖ్యాకుల సంక్షేమానికి పెద్దపీట

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



ధర్మపురి మే 02 (ప్రజా మంటలు) : అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళ వారం పవిత్ర రంజాన్ పర్వదినం జరుపుకోనున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...కుల,మత, ప్రాంత, భాషల, జాతులకు అతీతంగా ప్రజలందరి భద్రత,

- మిగతా 5లో

# పవిత్రతకు ప్రతిరూపం రంజాన్

మొదటిపేజీ తరువాయి..

విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకోవచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహాయింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. అది వినిపించిన రాత్రి మరేదో కాదు లైలతుల్ ఖద్ర్. అదృష్ట, దురదృష్టాల నిర్ణయాల అమలుకు అల్లాహ్ దైవదూతలకు ఫర్మానాలు అందజేసే రాత్రి ఇది. పవిత్రమైన 'లైలతుల్ ఖద్ర్' అనే మాటలో లైల్ అంటే రాత్రి అని అర్థం. ఖద్ర్ అంటే అదృష్టం, భాగ్యం. సృష్టిలోని సర్వరాశుల విధిరాత ఈ రాత్రే లిఖిస్తారని నమ్మకం. అందుకే దీనిని లైలతుల్ ఖద్ర్ అని వ్యవహరిస్తారు. ఖద్ర్ అంటే శ్రేష్ఠమైన అని మరో అర్థం ఉంది. అందుకే దీనిని శ్రేష్ఠమైన రాత్రిగా కూడా అభివర్ణించారు. ఖద్ర్ అంటే ఇరుకు అనే భావం ఉంది. ఈ రాత్రి దైవదూతలతో భూలోకమంతా కిక్కిరిసిపోతుందట. సౌభాగ్య, దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి ఇదని విశ్వాసం. అందుకే దీనిని మహత్పూరకమైన, గౌరవాదరణల రాత్రి



అని ఖురాన్ విశదీకరించింది. శ్రేష్ఠమైన రాత్రిని అందరూ అన్వేషించాలని సూచించారు ప్రవక్త. రంజాన్ నెలలో చివరి పది రోజులు ఆయన మసీదులోని నాలుగు గోడలకే పరిమితం అయ్యేవారు. పూర్తిగా దైవారాధనలో మునిగిపోయేవారు. ఇలా పది రోజులు మసీదులోనే గడపడాన్ని 'ఏతికాఫ్' అంటారు. లైలతుల్ ఖద్ర్‌లో పూర్ణ విశ్వాసంతో, దైవం ప్రసాదించే ప్రతిఫలాన్ని ఆశించి ఆరాధన చేసిన వారి గత అపరాధాలన్నిటినీ దైవం క్షమిస్తాడు అని ప్రవక్త ఉపదేశించారు. అందుకు అనుగుణంగా రంజాన్ చివరి పదిరోజులు ముస్లింలు ఏతికాఫ్ పాటిస్తారు. ఖురాన్ పారాయణం చేస్తారు. రాత్రంతా దైవారాధనలో గడుపుతారు. పండుగ రోజున తలస్నానం చేయడం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం, కొత్త దుస్తులు ధరించడం ఉత్తమం. ఇది మహా ప్రవక్త వారి ఆచరణ విధానం. పట్టణంలో లేక గ్రామం వెలుపల ఒక బహిరంగ ప్రదేశంలో ఈద్ నమాజ్ చెయ్యడం ఉత్తమం. ఈదుల్ ఫిత్ర్ నమాజ్‌కు ముందు కొన్ని ఖర్జూర పండ్లు తిని వెళ్ళాలి. నమాజ్‌కు వెళ్ళే సమయంలో తక్బీర్ చదువుతూ ఈద్గాహ్‌కు చేరుకోవాలి. నమాజ్ చదివిన తరువాత సలాములు చేస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా బంధు, మిత్రులతో గడపాలి. ఎలాగైతే రంజాన్ నెలవంకను చూసి మనం ఉపవాసాలు ఉండడం మొదలుపెడతామో, అలాగే షవ్వాల్ నెలకు చెందిన నెలవంకను చూడగానే ఉపవాసాలను ఆపేసి, మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోవాలి. ఎవరైతే పుణ్య ఫలాపేక్షతో ఈ రెండు పండుగుల రాత్రులూ దైవారాధనలో గడుపుతారో– వారి హృదయాలూ, ఇతరుల హృదయాలూ నిర్జీవమైపోయినప్పుడు కూడా సజీవంగా ఉంటాయని దైవప్రవక్త సెలవిచ్చారు.

# భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షానే

మొదటిపేజీ తరువాయి..

మరో చిన్నారి మోదీకి దేభక్తి పాటను పాడి వినిపించాడు. మాతృభూమి గురించి ఆ చిన్నారి పాట పాడుతుంటే ప్రధాని మోదీ చిటికెలు వేశారు. అద్భుతంగా పాడావంటూ ఆ బాలుడ్ని మోదీ మెచ్చుకున్నారు. ఈ క్రమంలో కొందరు చిన్నారులు ఆకట్టుకునే బహుమతులు ఇచ్చి, ఆయన్ను మెప్పించారు. ఒక పాప తాను గీసిన చిత్రాన్ని బహూకరించగా.. ఓ బాలుడు దేశభక్తి గీతం ఆలపించాడు. ఉదయం బెర్లిన్‌లోని అడ్లోన్ కెంపిన్‌స్కీ హోటల్ వద్ద ప్రవాస భారతీయులు మోదీని ఆహ్వానిస్తూ.. 'వందేమాతరం', 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు. ఆ సమయంలో ఓ పాప మోదీపై చిత్రాన్ని గీసి, ఆయనకే అందించింది. దానిలో తనను తాను చూసుకున్న ప్రధాని.. ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిని గీయడానికి ఎంతసేపు పట్టిందంటూ ఆమెను ప్రశ్నించారు. అలాగే కొద్దిసేపు ఆ చిన్నారితో ముచ్చటించారు. అప్పుడామె 'మీరే నా ఐడల్' అంటూ చెప్పుకొచ్చింది. దీనికి సంబంధించిన వీడియోను కేంద్రమంత్రి పియూష్ గోయల్ ట్విటర్‌లో షేర్ చేశారు. అక్కడే ఉన్న ఓ బాలుడు దేశభక్తి గీతం పాడి వినిపించారు. ఆ పాట వింటున్నంత సేపు.. మోదీ చిటికెలు వేస్తూ అతడిని ఉత్సాహపరిచారు. తర్వాత వాహ్ అంటూ మెచ్చుకున్నారు. మిగతావారు ఆయనకు చేతులు ఊపుతూ పలకరించారు. కొందరైతే ఆయన పాదాలకు నమస్కరించారు. ఈ ఆత్మీయ స్వాగతంపై ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. 'జర్మనీలోని ప్రవాస భారతీయుల్ని కలుసుకోవడం సంతోషంగా ఉంది. మీ పట్ల దేశం గర్విస్తోంది' అంటూ తన ఫేస్‌బుక్ పేజ్‌లో ఆ చిత్రాలను షేర్ చేశారు. మరోవైపు భారత్, రష్యా చిరకాల మిత్రులు అనే విషయం తెలిసిందే. అయితే అలాంటి రష్యాని భారత్ నుంచి విడగొట్టేందుకు యూరోపియన్ కంట్రీ జర్మనీ రెడీ అయింది. ప్రస్తుతం జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ రష్యాకు వ్యతిరేకంగా అతిపెద్ద అంతర్జాతీయ కూటమిని ఏర్పరిచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా వచ్చే నెలలో జరిగే గ్రూప్ ఆఫ్ సెవెన్ లీడర్స్ సమ్మిట్‌కు ప్రధాన అతిథి గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆహ్వానించాలని యోచిస్తున్నారు. ఇప్పటికే మోదీ ఓలాఫ్ ఆహ్వానం మేరకు జర్మనీలోని బెర్లిన్ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మోదీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రోజు నాటికి జీ–7 శిఖరాగ్ర సమావేశానికి మోదీని ఆహ్వానించే విషయంపై ప్రకటన విడుదలయ్యే అవకాశముంది. ఈసారి రొటేటింగ్ %+%–7 ప్రెసిడెన్సీని జర్మనీ హోల్డ్ చేస్తోంది. జూన్ 26 నుంచి జూన్ 28 వరకు బవేరియన్ ఆల్ప్స్‌లో జరిగే జీ–7 శిఖరాగ్ర సమావేశానికి ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, సెనెగల్ నాయకులను కూడా రష్యా ఆహ్వానిస్తోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. స్కోల్జ్ బెర్లిన్‌లో చర్చలు, జర్మనీ–భారత్ సంయుక్త క్యాబినెట్ సమావేశానికి పీఎం మోదీని నేడు ఆహ్వానించారు. దీంతో ఈ రోజే శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానించే విషయంపై తన నిర్ణయాన్ని స్కోల్జ్ ప్రకటించవచ్చని తెలుస్తోంది.

ఉక్రెయిన్ దేశంపై రష్యా దండయాత్రను ఖండించేందుకు ప్రధాని మోదీ అయిష్టత చూపడంతో కొన్ని వారాల క్రితం వరకు మోదీ ఆహ్వానంపై స్కోల్జ్ నిర్ణయం తీసుకోలేదు. కానీ జర్మనీ ఛాన్సలర్ రష్యాను ఏకాకిని చేసే ప్రయత్నాలలో భారతదేశాన్ని విలువైన భాగస్వామిగా జీ–7 సమావేశంలో ఉంచాలని నిర్ణయించారు. స్కోల్జ్ వాతావరణ మార్పు, రక్షణ



వంటి ఇతర విధాన రంగాలలో పీఎం మోదీతో సన్నిహితంగా పని చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

జర్మనీ ప్రభుత్వం రాబోయే సంవత్సరాల్లో భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని కోరుకుంటోంది. రష్యాతో ఇండియా తన సంబంధాలను పునరాలోచించడానికి ఆర్థిక ప్రోత్సాహకాలను యూరోపియన్ యూనియన్ అందిస్తోంది. అయితే ఈ ప్రయత్నాలకు కూడా జర్మన్ మద్దతు ఇస్తోంది. ఐరోపాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో కార్మికుల కొరతను అధిగమించడంలో భారతీయ కార్మికులకు ఇమ్మిగ్రేషన్ నిబంధనలను మరింత సులభతరం చేయడంపై సోమవారం సమావేశంలో స్కోల్జ్, పీఎం మోడీ చర్చిస్తారు. వాతావరణాన్ని దెబ్బతీసే కర్బన ఉద్గారాలను తగ్గించడంలో భారతదేశానికి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌ను ఎలా వేగవంతం చేయాలనే దానిపై కూడా మాట్లాడనున్నారు. ఆయుధాలు కొనుగోలు విషయంలో కూడా ఇండియా రష్యా వైపు చూడకుండా చేసేందుకు జర్మనీ ప్రయత్నిస్తోంది. మాస్కోపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, రష్యా ఆయుధ డెలివరీలకు ప్రత్యామ్నాయంగా భారతదేశానికి ప్రత్యామ్నాయాన్ని అందించాలని యూరోపియన్ డిఫెన్స్ కంపెనీలను జర్మనీ కోరుతోంది. అయితే సోమవారం ఎలాంటి ఒప్పందాలు కుదిరే అవకాశం ఉండకపోవచ్చు.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తరువాత, స్కోల్జ్ ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యయుతంగా ఉన్న దేశాలతో జర్మనీ రాజకీయ, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయాలనుకుంటున్నారు. అందుకే గత వారం తన మొదటి ఆసియా పర్యటన కోసం జపాన్‌ను ఎంచుకున్నారు. అయితే స్కోల్జ్ కు ముందు పనిచేసిన ఛాన్సలర్‌లు తొలుత చైనాలోని వ్యాపార ప్రతినిధులను సందర్శించారు. కానీ స్కోల్జ్ జపాన్‌ను సెలెక్ట్ చేసుకొని ఆశ్చర్య పరుస్తున్నారు.

# అరెస్టులు, నిర్బంధాలతో నియంత్రించలేరు

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణ పర్యటనకు రావాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఓయూ విద్యార్థి నాయకులను రాహుల్ కలిసేందుకు అనుమతి ఇవ్వాలని రేవంత్ డిమాండ్ చేశారు. పోరాటానికి విద్యార్థులే ఆదర్శమన్నారు. పార్టీలకతీతంగా విద్యార్థి నాయకులు అరెస్టులను ఖండించాలని.. కేసీఆర్ నియంత పాలనపై తిరుగుబాటు చేయాల్సి ఉందన్నారు. ఔహుల్ గాంధీ ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి.. ఓయూ విద్యార్థులతో మమేకమవుతారని అన్నారు. ఓయూలో రాహుల్‌సభకు అనుమతి కోసం వినతిపత్రం ఇస్తే.. ప్రభుత్వ ఒత్తిడితో తిరస్కరించారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. మే 7న ఎన్ఎస్‌యూఐ నేతలను రాహుల్ పరామర్శిస్తారని రేవంత్ తెలిపారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పంటను కొనే దిక్కులేక రైతు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతులకు అండగా నిలవడానికి కాంగ్రెస్ నేత రాహుల్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చినది రాహుల్ గాంధీ అని తెలిపారు. తెలంగాణ రైతు ఆత్మ హత్యలతో శవాల దిబ్బగా మారుతోందని అని అన్నారు. పంటను కొనే దిక్కులేక రైతు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. వారికి అండగా నిలవడానికి రాహుల్ వస్తున్నారని తెలిపారు. ఉద్యమంలో ఉస్మానియా కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న ఓయూను సందర్శించడానికి రాహుల్ వస్తున్నారన్నారు. తమ నేతలు జగ్గారెడ్డి, వి.హెచ్, ఓయూ విద్యార్థులు వీసీకి రాహుల్ సభకు అనుమతి కోసం వినతి పత్రం ఇచ్చారని అన్నారు. అయితే ప్రభుత్వ ఒత్తిడితో తిరస్కరించినట్లు చెప్పారు. అనుమతి కోరిన తమ విద్యార్థి విభాగం నేతలను జైల్‌లో పెట్టారన్నారు. జైల్‌లో ఉన్న విద్యార్థులను




కలవాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న ఓయూను సందర్శించడానికి రాహుల్ వస్తున్నారన్నారు. తమ నేతలు జగ్గారెడ్డి, వి.హెచ్, ఓయూ విద్యార్థులు వీసీకి రాహుల్ సభకు అనుమతి కోసం వినతి పత్రం ఇచ్చారని అన్నారు. అయితే ప్రభుత్వ ఒత్తిడితో తిరస్కరించినట్లు చెప్పారు. అనుమతి కోరిన తమ విద్యార్థి విభాగం నేతలను జైల్‌లో పెట్టారన్నారు. జైల్‌లో ఉన్న విద్యార్థులను కలవాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సర్కారు అనుమతి ఇవ్వకపోయినా రాహుల్ గాంధీని ఓయూకు తీసుకువెళ్తామని ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అందుకు శాంతిభద్రతల సమస్య వస్తే సర్కారే బాధ్యత వహించాలన్నారు. పోలీసులు ఓయూలో అతిగా ప్రవర్తించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. చంచల్‌గూడ జైలులో ఉన్న ఎన్ఎస్‌యూఐ నేతలను పరామర్శించడానికి రాహుల్ వస్తారని... అందుకు జైలు సూపరింటెండెంట్‌ను కలిసి అనుమతి ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వరంగల్‌లో 6న రైతు సభలో రాహుల్ గాంధీ పాల్గొంటారని పేర్కొన్నారు. రేవంత్‌తో పాటు జగ్గారెడ్డి, గీతారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ జైలర్‌ను కలిశారు.

# కోవిడ్ టీకా కోసం ఒత్తిడి చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

విధించిన ఆంక్షలను కోర్టు తప్పుపట్టింది. వ్యాక్సిన్ వేసుకోని వారిని పబ్లిక్ ప్రదేశాలకు రానివ్వకపోవడం సరిగా లేదని కోర్టు తెలిపింది. అలాంటి నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వాలు వెంటనే వాటిని ఎత్తివేయాలని ఇవాళ సుప్రీంకోర్టు కోరింది. వ్యాక్సినేషన్ విషయంలో ప్రభుత్వం ఓ విధానాన్ని రూపొందించి, ప్రజా సంక్షేమం కోసం కొన్ని షరతులను అమలు చేయాలని కోర్టు తన తీర్పులో చెప్పింది.



# ఓయూకు వెళ్లే ధైర్యం లేని కెసిఆర్

## రాహుల్ వెళితే బండారం బయటపడుతుంది

## విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే సీతక్క

హైదరాబాద్,మే2: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టేందుకు ధైర్యం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. రాహుల్ గాంధీ అక్కడకు వెళ్తే వారి బండారం బయటపడుతుందని సీఎం భయపడుతున్నారని అన్నారు. మే 6న వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే రైతు సంఘర్షణ సభాస్థలిని పరిశీలించిన అనంతరం సీతక్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ నేతనే రావద్దనే దుర్మార్గపు విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. యూనివర్సిటీలను మూసివేసే దిశగా టీఆర్ఎస్ సర్కారు పనిచేస్తోందని సీతక్క అభిప్రాయ పడ్డారు. రాహుల్ గాంధీ ఓయూకు వెళ్తే విద్యార్థుల సమస్యలు బయటకు వచ్చి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని, తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని సీతక్క అన్నారు. కానీ పేద విద్యార్థుల కడుపుకొట్టే కుట్రలో భాగంగానే రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. దేశంలో అనేక యూనివర్సిటీల విద్యార్థులతో రాహుల్ ఇంటరాక్ట్ అయిన విషయాన్ని సీతక్క గుర్తు చేశారు. కేసీఆర్ దేశ్ కీ నేత కాదు.. గల్లీకీ నేత కూడా కాదని సీతక్క చురకలంటించారు. ఆయన కుటుంబం దేశం కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. మరో జాతీయపార్టీని ప్రసన్నం చేసుకునేందుకు రాహుల్ గాంధీ పర్యటనకు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని, తమ పార్టీ పట్ల జనంలో వ్యతిరేకత లేదని కావాల్సిందల్లా లీడర్ల మధ్య సఖ్యతేనని సీతక్క అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారన్న ఆమె.. రాహుల్ గాంధీ సభను ఐక్యంగా విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఓయూ కేంద్రంగా వేడెక్కిన రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

జపిలుపునిచ్చింది. ఓయూలో రాహుల్ ముఖాముఖికి అనుమతి ఇవ్వాలంటూ నిరసనలు తెలుపుతున్నారు. దీంతో ఓయూలో ఎన్ఎస్‌యుఐ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ఓయుపోలీస్ స్టేషన్ కు తరలించారు. మరోవైపు ఓయూలో భారీగా పోలీసులు మోహరించారు. ఇదిలావుంటే రాహుల్ పర్యటనకు ఓయూ అనుమతినిరాకరించింది. రాజకీయకార్యకలాపాలకు అనుమతి లేదంటూ ఓయూ విసి స్పష్టం చేశారు. పాలకమండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుందని అన్నారు. అలాగే ఓయూలో ఆందోళనలకు అనుమతి లేదన్నారు. అటు ఓయులో అరెస్టలపై విద్యార్థి నేతలు మండిపడుతున్నారు. అరెస్టులపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలతో గాంధీ భవన్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను మహిళా కాంగ్రెస్ నేతలు దగ్ధం చేశారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. మొత్తంగా ఇప్పుడు రాహుల్ పర్యటన నేపథ్యంలో తెలంగాణలో ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా కేంద్రంగా రాజకీయం వేడెక్కుతోంది. యూనివర్సిటీలోకి రాహుల్ గాంధీని తీసుకువెళ్లాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం హాట్‌హాట్‌గా మారుతోంది. అక్కడ అడుగు పెట్టకుండానే తెరాస, కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఉస్మానియాలో రాహుల్ సభకు అనుమతి ఇవ్వకపోవడం వెనుక అధికార పార్టీ హస్తం ఉందని కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మరోవైపు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాహుల్ గాంధీ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. ఒకప్పుడు ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన విశ్వవిద్యాలయం నుంచే తెరాసపై దండయాత్ర చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ నెల 6న వరంగల్ రైతు సంఘర్షణ సభకు రానున్న రాహుల్ గాంధీని 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి తీసుకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం ఓయూ వీసీని కలిసి అనుమతి కోరడం, ఆయన తిరస్కరించడం జరిగింది. వీసీ అనుమతి ఇవ్వకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో రాహుల్ గాంధీ కార్యక్రమానికి అనుమతివ్వాలంటూ కాంగ్రెస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈనెల 7న విద్యార్థులతో ముఖాముఖికి అనుమతి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. మానవతారాయ్ సహా నలుగురు పిటిషన్ దాఖలు చేయగా... హౌస్‌మోషన్ పిటిషన్‌గా తీసుకుని విచారణ జరపాలని కోరారు. ఇప్పటికే ఓయూ ఉపకులపతి అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అధికార పార్టీ పెద్దల ఒత్తిడితోనే అనుమతివ్వడం లేదని ఆక్షేపిస్తున్నారుగతంలో ఇలా.. వాస్తవానికి ఓయూ విశ్వవిద్యాలయంలో రాజకీయ సభలు, సమావేశాలు నిర్వహించరాదని హైకోర్టు తీర్పు స్పష్టం చేసింది. 2016 జూన్ 4వ తేదీన తెలంగాణ జనజాతర సమావేశంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఓయూలో విద్యా



సంబంధ సమావేశాలు తప్ప, రాజకీయ సంబంధిత సమావేశాలకు వేదిక కారాదని హైకోర్టు జూన్ 5వ తేదీన స్పష్టం చేసింది. ఓయు కార్యనిర్వాహక కౌన్సిల్ సైతం అక్కడ ఎలాంటి సభలకు అనుమతి ఇవ్వకూడదని కీలక నిర్ణయం తీసుకుంది. మైకుల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదని కూడా తీర్మానం చేసింది. 2020లో చేసిన తీర్మానాలను చూపి ఓయూ అధికారులు రాహుల్ సభకు అనుమతి ఇవ్వకుండా దాటవేసారు. ఉద్యమకాలంలో కేసీఆర్‌కు అండగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీ.. రాష్ట్రం వచ్చాక అక్కడ పూర్తిగా భిన్నమైన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. తెరాసకు ఇబ్బందిగా మారిన చోటకు కాంగ్రెస్‌ను అనుమతిస్తే తమకు ఇబ్బందని భావించిన కేసీఆర్.. అక్కడ రాహుల్ ప్రవేశానికి అనుమతి ఇవ్వడం లేదని హస్తం నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు రాహుల్ పర్యటన గడువు దగ్గరపడుతున్న కొద్దీ ఓయూ కేంద్రంగా రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఓయూలో విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి రాజకీయం రక్తికట్టిస్తున్నారు. కేసీఆర్, కాంగ్రెస్ దిష్టి బొమ్మలు పోటీలు పడి దగ్ధం చేస్తున్నారు. పోటాపోటీగా ఆందోళనలతో యూనివర్సిటీని అట్టుడికిస్తున్నారు. ఇది ఇలా ఉండగా తెరాస, కాంగ్రెస్ నేతలు బాల్క సుమన్, జగ్గారెడ్డి మధ్య మాటలు యుద్ధం జరుగుతోంది. విమర్శలు, ప్రతివిమర్శలు శృతి మించుతున్నాయి. రాహుల్ గాంధీ ఓయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని తెరాస డిమాండ్ చేస్తుండగా.. తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీకి అనుమతి ఎందుకు ఇవ్వరని కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. అసలు రాహుల్ గాంధీ ఓయూకు వస్తే కేసీఆర్ ఎందుకు భయపడి అడ్డుకుంటున్నారనీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వెంకట్ సహా 18 మంది అరెస్టు చేశారని.. ఎన్ఎస్‌యూఐ నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు. ఓయూ అధికారులు ఇప్పటివరకు అనుమతి ఇవ్వకపోవడంతో రాహుల్ ఓయూ సందర్శనపై కాంగ్రెస్ పునరాలోచనలో పడింది. న్యాయస్థానం తీర్పు అనుకూలంగా రాకపోతే హైదరాబాద్ నగరంలో 7వ తేదీ రాహుల్ పర్యటనలో తగినట్లు కార్యక్రమాలను మార్పులు చేయాలని పీసీసీ భావిస్తోంది.

ఉస్మానియా యూనివర్సిటీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనపై నిర్ణయాన్ని హైకోర్టు వీసీకి వదిలేసింది. విద్యార్థులతో ముఖాముఖి కోసం పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించాలని ఆదేశించింది. పిటిషనర్ల అభ్యర్థనను వీసీ పరిగణలోకి తీసుకుంటారని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఓయూలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటకు అనుమతించేలా ఆదేశించాలంటూ పిటిషనర్లు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టగా.. ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ న్యాయవాదులెవరూ కోర్టుకు హాజరుకాలేదు. ఈ క్రమంలో నిర్ణయాన్ని ఓయూ వైస్ ఛాన్సలర్ కు వదిలేసిన న్యాయస్థానం పిటిషన్ పై విచారణను ముగించింది. ఇదిలా ఉంటే హైకోర్టు ఆదేశాలకు ముందే ఓయూ వీసీ రాహుల్ గాంధీ పర్యటనకు అనుమతించేందుకు నిరాకరించారు. పలు కారణాల దృష్ట్యా మీటింగ్?కు అనుమతించలేమని స్పష్టం చేశారు.



భీమదేవరపల్లి ములుకనూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వేముల రాజమల్లు ( 96 ) తన స్వగృహంలో ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన పడాల చంద్రయ్య మరియు బొజ్జపూరి వెంకటయ్య తదితర సమర యోధులతో ఆయన కలిసి నడిచారు.

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చెయ్యాలి

**మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు): మే 6 న, జరగబోయే రైతు సంఘర్షణ సభను విజయవంతం చేసే విధంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్ అధ్యక్షతన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 6 న, భావి భారత ప్రధాని రాహూల్ గాంధీ ముఖ్య అతిథిగా జరగబోయే రైతు సంఘర్షణ సభను వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పడుతున్న అవస్థలు చూసి వారి తరుపున పోరాటం చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తలపెట్టిన ఛలో వరంగల్ సభకు ముఖ్యఅతిథిగా రాహుల్ గాంధీ వస్తున్నందున సభ నిర్వహణ మరియు జన సమీకరణ గురించి దిశా నిర్దేశం చేశారు. రైతు రుణ మాఫీ, పంట భీమా, వరి కొనుగోళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ మినార్ మజీద్ లో పేద ముస్లిం లకు బట్టల పంపిణీ



హుజురాబాద్ మే 02 (ప్రజామంటలు): హుజూరాబాద్ లోని ఏక్ మినార్ మజీద్ లో రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 2 వ మరియు 17 వ వార్డుల నిరుపేద ముస్లిం లకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతుల మీదుగా కెసిఆర్ కిట్ లను సుమారు వంద మంది పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక %--%శ్రీనివాస్, ఏక్ మినార్ అధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్, కార్యదర్శి వహీద్ ఉద్దీన్, కోశాధికారి నవాబ్ ఖాన్ స్థానిక వార్డుల కౌన్సిలర్ లు యాదగిరి నాయక్, ఉజమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్ మరియు బాబా జలీల్ (కరాటే మాస్టర్), అంకుష్, సల్మాన్, ఎంఎ గఫార్, రియాజ్ ఇతర మత పెద్దలు పాల్గొన్నారు.

హైదరాబాదులో మాజీ మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సి.హెచ్ విద్యాసాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన భాజపా కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ జె. ఎన్. వెంకట్



## ములుకనూర్ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం



భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు): సోమవారం భీమదేవరపల్లి మండలం ములుకనూర్ సహకార పరపతి సంఘంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జడ్పీటీసీ వంగ రవి కొనుగోలు కేం ద్రాన్ని ప్రారంభించారు. సహకార సంఘం జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి మాట్లాడుతూ%ొ%. ఏ రైతుకు ఇబ్బందులు రాకుండా మొత్తం ధాన్యం కొనుగోలు చేసే విధంగా కేంద్రాలను ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పని పద్మా భిక్షపతి, దర్నా శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకగా దుస్తుల పంపిణి

ధర్మపురి మే 02 (ప్రజామంటలు): ధర్మపురి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈరోజు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు అధ్యక్షతన ముస్లిం సోదరులకు రంజాన్ కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గడ్డం మహిపాల్ రెడ్డి, అయ్యోరి రాజేష్ కుమార్, మండల కో అప్షన్ కైసర్ అహ్మద్, అరెపెల్లి ఎంపిటిసి కుంబాల రవిత రమేష్, నెరెళ్ల ఎంపిటిసి రెడ్డవేని సత్యం, టిఆర్ఎస్ నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## టీ.ఎస్.ఎమ్.ఎస్.ఐడీసీ కి బంగారుబాతు లా మారిన గాంధీ ఆసుపత్రి

**పూర్తి నాసిరకంగా సెల్లార్ మరమ్మతు పనులు**
**వేలల్లో అయ్యే దానికి లక్షల్లో అంచనాలు**
**బిల్లుల చెల్లింపుకు బ్రేక్ వేసిన గాంధీ అధికారులు**



సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు): గాంధీ ఆసుపత్రిలో ఇటీవల టీఎస్ ఎమ్ఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్లోరింగ్ మరమ్మతు పనులు నాసిరకంగా ఉన్నాయని తేలడంతో పనులకు సంబందించిన బిల్లుల చెల్లింపుకు బ్రేక్ పడింది. టీ ఎస్ ఎమ్ ఎస్ ఐ డీ సీ కి గాంధీ ఆసుపత్రి బంగారు గుడ్లు పెట్టే బాతు గా మారిందని, వేల రూపాయల్లో చేసే పనులకు లక్షల్లో అంచనాలు వేసి రెండు చేతులా సంపాదిస్తున్నారన్న విమర్శలకు బలం చేకూరింది. వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ ఆసుపత్రిలోని పేషంట్లు, డాక్టర్లకు ఫుడ్డును వండి అందచేసే సెల్లార్ లోని డైట్ క్యాంటిన్ పరిసరాలు, ఫ్లోరింగ్ మురిగి నీటితో నిండి ఉండి, అధ్వాన్నంగా తయారయ్యాయని పలు మార్లు మీడియాలో కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి, వెంటనే రిపేర్ పనులు చేయాలని ఆదేశించారు. ఇందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎస్ ఎమ్ఎస్ ఐడీసీ) ఇంజనీరింగ్ అధికారులు రూ 4.08 లక్షలతో అంచనాలు రూపొందించి, ఇటీవల సెల్లార్ లోని ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టారు. అయితే సిమెంట్ చాలా తక్కువగా, ఇసుక ఎక్కువగా వాడడంతో ఫ్లోరింగ్ అప్పుడే చెడిపోతుందని, డైట్ క్యాంటిన్ లోని పలు గదుల తలుపులు అకారణంగా తీసివేసి, చెడగొట్టారని పలు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో పనులు పూర్తి నాసిరకంగా ఉన్నాయని, ఫ్లోర్ లోని మట్టి లేచి, పేషంట్ల ఫుడ్డులోకి వెళ్ళే ప్రమాదం ఉందంటూ చీఫ్ డైటీషియన్ సూపరింటెండెంట్ కు లేఖ రాశారు. ఈ విషయమై మీడియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు ను వివరణ కోరగా, సెల్లార్ లో చేసిన మరమ్మతు పనులు పూర్తి నాసిరంగా ఉన్నాయని ఫిర్యాదులు అందడంతో తాము స్వయంగా పరిశీలించి, నిర్ధారణకు వచ్చామని, బిల్లుల మంజూరును నిలిపి వేశామని తెలిపారు. అధికారులతో చర్చించి, తిరిగి సెల్లార్ లో నాణ్యతగా ఉండే విధంగా పనులు చేయిస్తామన్నారు. అయితే ఈ విషయమై వివరణ కోసం ప్రయత్నించగా సంబందిత టీఎస్ ఎమ్ఎస్ ఐడీసీ అధికారులు అందుబాటులో లేరు.

## ఇఫ్తార్ నిధుల దుర్వినియోగం పై ప్రజావాణిలో కాంగ్రెస్ మైనార్టీ నేతల ఫిర్యాదు



కరీంనగర్ మే 02 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 30లో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఇఫ్తార్ విందులకు ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులను దుర్వినియోగం చేసిన టిఆర్ఎస్ నాయకుల, ముస్లిం కార్పొరేటర్ల నుండి రికవరీ చేయాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు సమద్ నవాబ్, ఎండి తాజుద్దీన్ ల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సమద్ నవాబ్, తాజుద్దీన్ లు మాట్లాడుతూ.... జీవో 30 ప్రకారం పేదలు నివసించే బస్తీల్లో ఇఫ్తార్ విందులు నిర్వహించి రంజాన్ తోఫాలు, కిట్లు పంచాల్సిఉండగా, కరీంనగర్ పట్టణంలో మాత్రం టిఆర్ఎస్ నాయకులు సంపన్నులు ఉండే ప్రాంతాల్లో రెండు చోట్ల మాత్రమే తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. నగరంలో పలు మస్జీద్ కమిటీల పేరుమీద ప్రభుత్వం నుంచి డబ్బులు వచ్చాయని, మస్జిద్ కమిటీలకు లెటర్ లు ఇచ్చి టిఆర్ఎస్ నాయకులు, ముస్లిం కార్పొరేటర్లు ఇఫ్తార్ విందులు నిర్వహించకుండానే డబ్బులు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై ఉన్నతాధికారులు తమ ఫిర్యాదు ఆధారంగా స్పందించి విచారణ జరిపించి, ఇఫ్తార్ డబ్బులు కాజేసిన వారి నుండి తక్షణమే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని, ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీముద్దీన్, నిహాల్ అహ్మద్ పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని సన్మానించిన ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు



ధర్మపురి మే 02 (ప్రజామంటలు): సెకండ్ అడిషనల్ జగిత్యాల జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీ గన్నారపు సుదర్శన్ సంగారెడ్డికి బదిలీ పై వెళుతున్న సందర్భంగా జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయగా ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరమందాసు సత్యనారాయణ, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెత్తపు లక్ష్మణ్, న్యాయవాదులు దుమ్మెన శ్రీనివాస్, మామిడాల శ్రీకాంత్ కుమార్, జాజాల రమేష్ లు జడ్జి సుదర్శన్ ని శాలువతో సన్మానించి వీడ్కోలు తెలిపారు. ధర్మపురి కోర్టు ప్రారంభోత్సవం కోసం జిల్లా న్యాయమూర్తి చేసిన కృషి మరువలేనిది అని న్యాయవాదులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి సుదర్శన్ మాట్లాడుతూ.... ధర్మపురి కోర్టు భవనం మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉందని తెలిపారు.

## రామదాసు కీర్తనకి కూచిపూడి నాట్యబృందం

**ములుకనూర్ వాసికి అంతా రామమాయం - 2022 అవార్డ్**



భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు): అంతా రామమయం 2000 వేల మంది కళాకారులతో రామదాసు కీర్తనకి మహాబృంద కూచిపూడి నాట్యం భద్రాద్రి సాంస్కృతిక వారధి ఆధ్వర్యంలో హైదరాబాద్ స్వర్ణభారతి ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామానికి చెందిన రామవరపు రాజు - సంధ్యారాణి కూతురు ధనశ్రీ భద్రాద్రి సాంస్కృతిక వారధి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖచే నిర్వహించబడిన అంతా రామమయం 2022 రామదాసు కీర్తనకు ధనశ్రీ (గురువు అరుణ రాజ్ కుమార్ కుండే, మయూరి నాట్య కళా క్షేత్రం, హనుమకొండ నేతృత్వంలో గావించిన ప్రదర్శనలో అభినందన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, ములుకనూర్ గ్రామస్థులు ధనశ్రీకి అభినందలు తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాజ సుమన్ రావు



గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలములోని పలు గ్రామాల్లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ రాపల్లె ఇబ్రాజపల్లె, అబ్బపూర్, వెనుగుమట్ల, శ్రీరాములపల్లె లోని వరి ధాన్యంను ప్యాక్స్ గొల్లపల్లి ద్వారా కొనుగోలు చేయు కేంద్రాలను ప్రాంభించిన జిల్లా ప్యాక్స్ చైర్మన్ల ఫోరమ్ అధ్యక్షులు డా. రాజసుమన్ రావ్. వారితో పాటు జడ్పీటీసీ గోస్కుల జలందర్ ఎంపీపీ నక్క శంకరయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ ప్యాక్స్ వైస్ ఛైర్మన్ నవ్వ తిరుపతి ఆర్బిఎస్ మండల అధ్యక్షుడు ముస్కు కిష్టారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మరాంపెల్లి బాబు, డైరెక్టర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు, రైతు బంధు సభ్యులు, రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ మే 6 న రాహుల్ గాంధీ



రుద్రంగి మే 02 (ప్రజామంటలు): ఈ నెల మే 6న వరంగల్లో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ హాజరయ్యే సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి వచ్చి సభ ను విజయవంతం చేయాలని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతీ బూత్ నుంచి పది మంది కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశం మొత్తం వరంగల్ సభ గురించి చర్చించుకునేలా గొప్పగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలని కోరారు. ఈ సభ ద్వారా రైతులకు భరోసా ఇవ్వడం కోసమే రాహుల్గాంధీ వస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేకచర్యలను నిరసిస్తూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, బైరీ గంగ మల్లయ్య, తర్రె మనోహర్, సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, సిరికొండ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫూలేస్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్




జనగామ మే 02 (ప్రజామంటలు): జనగామ జిల్లా అంబేద్కర్ నగర్ ప్రైమరీ స్కూల్ లో మే1వ తేదీ నుండి సాయంత్రం 4:00 గంటల నుండి 5:30 గంటల వరకు భౌతికంగా 30 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆసక్తి ఉన్నవారు యాదగిరి 9701671687, రాములు 9393088386 నెంబర్లను సంప్రదించాలని, కోర్సు ఫీజు కేవలం రూ.100 మాత్రమేనని, ఈ కోర్స్ ను ఫూలేస్ స్పోకెన్ ఇంగ్లీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ నాగారం సావిత్రిబాయి పూలే సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ కర్రె మల్లేశం షప్పర్డ్ తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కౌన్సిలర్ పెర్ని స్వరూప, ఉత్సవాల కమిటి చైర్మన్ కన్నారపు పరశు రాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



హైదరాబాద్ మే 02 (ప్రజామంటలు): హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ ని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోహెడ లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ అభినందనీయం మంజులారెడ్డి



కోహెడ మే 02 ( ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ సిద్దిపేట వారు నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపుని సందర్శించిన సామాజిక సేవకురాలు మంజులరెడ్డి మాట్లాడుతూ.... పిల్లలు, యువత క్యాంప్ కోచింగ్ ని మంచిగా సద్వినియోగించు కోవాలని, వ్యాయామం చేయడం, స్పోర్ట్స్ ఆడటం వల్ల మానసికొల్లాసంగా, ఉత్తేజంగా ఉంటారన్నారు. మీరు చిన్నప్పుడే ఇష్టమైన స్పోర్ట్స్ ని ఎన్నుకొని కష్టపడితేనే జాతీయ స్థాయిలో రానిస్తారన్నారు. అనంతరం జాతీయ స్థాయి సైక్లింగ్ లో రాణించిన హేమలత ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సిద్దిపేట్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణిపెల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కొబ్బరికాయల వేలం రూ.30,200 కు కైవసం చేసుకున్న బత్తుల వీందర్



చిగురుమామిడి మే 02 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కొబ్బరికాయల వేలం పాటను ఆలయ అధికారులు నిర్వహించారు. ఈ కొబ్బరికాయల వేలం పాటను హుస్నాబాద్ కు చెందిన బత్తుల రవీందర్ 30 వేల రెండు వందల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ చైర్మన్ తాళ్లపల్లి సంపత్ గౌడ్, కార్యనిర్వహణాధికారి బూట్ల కవిత, ఆలయ అర్చకులు శేషం నరసింహాచార్యులు,శేషం నవీన్ చార్యులు, ఆలయ ధర్మకర్తలు వంతడపుల దిలీప్ కుమార్, నాంపల్లి కొమురయ్య, శ్రీరామోజీ రాజ్ కుమార్, ఎనగందుల అశోక్, పత్తెం పద్మా వీరస్వామి, పెసరి రాధాకృష్ణ, వార్డు సభ్యుడు కంది శంకర్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో బియ్యం, పప్పు, పాలు, గుడ్లు పంపిణీ

గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలో దమ్మన్నపేట మరియు ఆత్మకూర్ గ్రామాలలో వేసవి సెలవుల దృష్ట్యా గర్భిణీలకు బాలింతలకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బియ్యం పప్పు పాలు గుడ్లు, టి.హెచ్.ఆర్ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మిగతా అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నుండి మూడు సంవత్సరముల పిల్లలకు బాలామృతం పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడమైనది అదేవిధంగా అంగన్వాడీ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ అనుబంధ ఆహారం ఆకుకూరలు రక్తహీనత కోవిడ్ 19 మరియు ఎండాకాలంలో వడదెబ్బ తీసుకోవలసిన జాగ్రత్తలు ఓ ఆర్ ఎస్ ద్రావణం గురించి తల్లిదండ్రులకు పిల్లలకు గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సైండ్ల రజిత ఆశావర్కర్లు లత, జమున బాలింతలు, గర్భిణీ స్త్రీలు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బసవన్న మార్గం అనుసరణీయం!

పన్నెండవ శతాబ్దంలోనే కులవివక్ష, లింగ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన సాంఘిక విప్లవకారుడు, సమతామూర్తి, విశ్వగురువు బసవేశ్వరుడు (1134–1196). ఆనంద నామ సంవత్సరం వైశాఖ మాసం

## 889 బసవ జయంతి : 3 మే 2022

శుక్ల పక్ష తదియ బసవన్న జన్మతిథి. సొంత ఊరు కర్నాటక రాజ్యం బిజాపుర జిల్లా లోని బాగెవాడి. తల్లి దండ్రులు మాదలాంబిక, మాదరస. బ్రాహ్మణ కుటుంబం. భక్తిభావం మెండు. కాని, అర్థం లేని ఆచారాలు, అక్కకు లేని హక్కులు ఆయనలో ఆలోచనల అలజడిని లేపినవి. బాల్యంలోనే ఇల్లు వదలి కృష్ణ మలప్రభ నదులు కలిసే కూడల సంగమ క్షేత్రం చేరు కొంటడు. సంగమేశ్వరుని సేవిస్తూ, అక్కడి శైవ మఠంలో జ్ఞాన తృష్ణ తీర్చుకొంటడు. సంగమేశ్వరుడు కలలో కనిపించి కర్తవ్య బోధ చేస్తడు. గృహస్థుడై, సమాజ కల్యాణానికి 'కల్యాణ' కటకాన్ని కార్యక్షేత్రం చేసుకొంటడు. బిజ్జల రాజు ఆస్థానంలో గణకుడుగా చిన్న కొలువులో చేరి సమర్థతతో, నిజాయితీతో రాజు మన్నన పొందుతడు. అంచెలంచెలుగా భండారి, ప్రధాని పదవులను అలంకరిస్తడు.

రాచ కార్యాలు ఒక చేత, సంఘ సంస్కరణలు మరొక చేత నిర్వహిస్తున్న బసవేశ్వరుడు గొప్ప ఆకర్షణగా మారుతడు. శుద్ధమైన శివభక్తి, సర్వజన సమానత్వం, కాయకం, దాసోహం సబ్బండ జాతులకు, శరణులకు ఒక సమ్మోహనంగా మారింది. కల్యాణ నగరం ఒక ఆధ్యాత్మిక, తాత్విక, సామాజిక, సైద్ధాంతిక కేంద్రమైంది. అల్లమ ప్రభు అధ్యక్షతన ఆధునిక సన్సదాన్ని పోలిన 'అనుభవ మంటపం' అవిష్కృతమైంది. సమస్త వృత్తులకు చెందిన వారు అందులో సభ్యులు. మాచయ్య, కక్కయ్య, చందయ్య, మారయ్య, హరళయ్య, దాసమయ్య వంటి శరణులంతా చర్చలు చేసేవారు. స్త్రీ పురుష భేదం లేదు. అక్క మహాదేవి కేశవస్త్రయై మాన్యత పొందేది. ప్రబోధానికి, ప్రవచనానికి జనుమడిలో 'వచనం' వాహికగా మారింది. బసవన్న కూడల సంగముని సంబోధిస్తూ వేలాది వచనాలు కూర్చితే, అదే దారిలో శరణులు చెప్పిన అనేక వచనాలతో వచన ప్రక్రియ సుసంపన్నం అయింది. 'కాయకవే కైలాస' నినాదం ప్రజలలో శ్రమ గౌరవాన్ని పెంచింది. 'దాసోహ' భావన ఉన్నంతలో పదుగురికి పంచింది. 'శరణ తత్త్వం' అహంకారాన్ని ఆవలికి నెట్టింది. 'ఇష్టలింగ ధారణ' సమానత్వాన్ని చాటింది. భక్తిని మించి 'శీలం' శీర్షభాగాన నిలిచింది. ఆదర్శ సమాజ నిర్మాణం జరుగాలంటే ఇంతకంటే కావలసినదేమున్నది. బసవేశ్వరుని భక్తి సామాజిక ఉద్యమం దేశమంతటా పాకింది. ఎక్కడికక్కడ బసవతత్త్వం 'వీరశైవం', 'లింగాయతం'



పేర్లతో పాదుకొన్నది. కాని కొన్ని వ్యవస్థలు యధాతథస్థితినే కోరుకొంటయి.

బసవేశ్వరుని స్ఫూర్తితో కల్యాణ నగరంలో జరిగిన వర్ణాంతర వివాహాన్ని అవి హర్షించలేదు. వాటి ప్రలోభానికి ప్రభావితుడైన రాజు వేసిన క్రూరశిక్షకు వికసించని మందారాలు నలిగి పోయినయి. దానితో బసవేశ్వరుని మనసు వికలమైంది. పదవులు త్యజించి తిరిగి కూడల సంగమాన్ని చేరుకొన్నడు. ఈ సందర్భంగా ప్రముఖ కన్నడ రచయిత ఎం ఎం కలబుర్గి వెలువరించిన కొన్ని చారిత్రక అంశాలతో ఏకీభవించని వారు ఆయనను తుపాకితో కాల్చి చంపిన ఘటన గుర్తుకు వస్తున్నది. ఎం ఎం కలబుర్గి పూర్తి పేరు మల్లేశప్ప మడివాలప్ప కలబుర్గి – అభిలేఖన నిపుణుడు, వచన సాహిత్య కోవిదుడు. కర్నాటక విశ్వవిద్యాలయంలో 'బసవేశ్వర పీఠ' అధ్యక్షుడు. బసవేశ్వరుని భావజాలాన్ని అణువణువునా పుణికి పుచ్చుకొన్న శరణుడు. కర్నాటక ప్రభుత్వం ప్రచురించిన 'సమగ్ర వచన సంపుట' కు ప్రధాన సంపాదకుడు.

'మార్గ' పేరుతో పరిశోధన భావధారా సంపుటాలు వ్రాసినవాడు. బసవేశ్వరుడు నల నామ సంవత్సరం శ్రావణ శుక్ల పంచమి నాడు కూడల సంగమేశ్వరునిలో సంగమించిండు. బసవధర్మం మాత్రం ప్రజల గుండెల్లో సచేతనంగా నిలిచిపోయింది. వీరశైవ మఠాలు ఏర్పడి బసవపథాన్ని ప్రచోదితం చేస్తున్నయి. పాలకురికి సోమనాథుడు 'బసవ పురాణం' వ్రాసి ఆయన చరిత్రను లోకార్పణం చేసిండు. అంబేడ్కర్ సంవిధాన సంకలనం చేసేటప్పుడు బసవన్న ఆదర్శాలను ఆదేశిక సూత్రాలుగా మలచిండు. పూర్వ ఉపరాష్ట్రపతి బిడి జత్తి 'బసవ సమితి' ఏర్పాటు చేసిండు. కేంద్ర సాహిత్య అకాడెమి 'బసవేశ్వర' మోనోగ్రాఫ్లు వ్రాయించింది. భారత ప్రభుత్వం బసవ నాణ్యాలను విడుదల చేసింది. పార్లమెంట్లో బసవమూర్తిని ప్రతిష్ట చేసింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో టాంక్ బండ్ పైన అశ్వారూఢ మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని ప్రతిష్టించినరు. 'బసవ భవన్' కోసం ఎకరం స్థలం, ఐదు కోట్ల రూపాయలు కేటాయింపు జరిగింది. ప్రస్తుతం బసవ అనుయాయులు ప్రపంచమంతటా ఉన్నరు. ప్రజల నడవడిలో, ప్రభుత్వాల ఏలుబడిలో బసవేశ్వరుని సామాజిక దృక్పథం ప్రతిఫలించాలని కోరుకొందాం!



–డాక్టర్ రాపోలు సత్యనారాయణ
పాలకుర్తి – 506146, 9440163211
(వ్యాసకర్త సోమనాథ కళాపీఠం గౌరవ అధ్యక్షుడు)

# ఉపాధికూలీలకు అండగా ఉంటాం

## వారికి వచ్చే డబ్బులు ఇచ్చేలా చేస్తాం

## పాదయాత్రలో కలిసిన ఉపాధికూలీలకు బండి హామీ



నారాయణపేట,మే2:కేంద్రం విడుదలచేసే నిధులు అందరికీ అందేలా కృషిచేస్తానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఉపాధి కూలీల సొమ్ము తినే వాళ్ల లెక్క తేలుస్తానన్నారు. ఉపాధి నిధులను ఆపుతోంది కేసీఆరే. అదనంగా 50 రోజుల ఉపాధిహామీ పనిదినాలు పెంచాలని మోడీ దృష్టికి తీసుకెళ్తా. ఉపాధి కూలీ బకాయిలన్నీ ఇప్పిస్తానన్నారు. ఉపాధి హామీ కూలీలతో బండి సంజయ్ ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర 19వ రోజు కొనసాగుతోంది. ధన్వాడ మండలం మణిపూర్ తండాలో బండి సంజయ్ ను కలిశారు దాదాపు 300 మంది ఉపాధిహామీ కూలీలు. బండి సంజయ్ తో తమ సమస్యలు చెప్పుకున్నారు ఉపాధిహామీ కూలీలు. ఉపాధిహామీ కూలీలతో మమేకమై? వారితో నేల మీదే కూర్చొని, వారి సమస్యలు సావధానంగా విన్నారు బండి సంజయ్. తమకు అదనంగా కనీసం 50 రోజుల పనిదినాలు అయినా పెంచాలన ఉపాధిహామీ కూలీలు కోరారు. పులులున్నా గుట్టలలో పనికోసం వెళ్తున్నాం. ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నాం. మేము పనిచేస్తేనే ఉపాధి, బతుకగలుగుదాం. ప్రస్తుతం మాకు రోజూ కూలీ రూ. 257?20 ఇస్తున్నారు. మాకు ధన్వాడ లో పని దొరకడం లేదు? కావునా మాకు రోజు కూలీ అదనంగా కనీసం రూ.250 అయినా పెంచాలన్నారు. గత 3 నెలలుగా కేసీఆర్ ప్రభుత్వం తమకు కూలీ డబ్బులు ఇవ్వలేదన్నారు. 100 రోజుల పని దినాలు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఉపాధిహామీ పథకం కూలీ డబ్బులను కేంద్రం ప్రతి నెల వారానికి ఒకసారి రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తోంది. వారానికి ఒకసారి మీ అకౌంట్ లలో డబ్బులు పడాలి. ఎండాకాలం అదనంగా రూ.20 కూలీ కేంద్రం ఇస్తోంది. మోదీ మీ పైసలు ఆపే పరిస్థితి లేదు? ఇక్కడ ఆపేది కేసీఆర్ ప్రభుత్వమే. మీకు అదనంగా 50 రోజుల ఉపాధిహామీ పనిదినాలు పెంచాలని మోదీని కోరుతాం. కేంద్రం రాష్ట్రానికి ఉపాధిహామీ కూలీ డబ్బులు ఇస్తుంటే? ఆ కూలీ డబ్బులను మీకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది కేసీఆర్ సర్కార్ అని మండిపడ్డారు.

కేసీఆర్ మాటలతో వినడు కొట్లాడితేనే వింటాడు. వారానికి ఒకసారి మీ కూలీడబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. రేపే మొత్తం లెక్కలు తెప్పిస్తా? మీకు అన్యాయం చేసిన వాళ్ళ లెక్క చూస్తా?కేసులు పెట్టిస్తా?వాళ్ళను జైలుకి పంపిస్తా. మీరు జాగ్రత్తగా పని చేసుకోండి. మోదీ మీకోసం లక్షా 40వేల ఇండ్లు మంజూరు చేశారు. అయినా కేసీఆర్ ఇక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడం లేదు. పెన్షన్స్ ఇవ్వడం లేదు. 5 కిలోల బియ్యం ఫ్రీగా మోదీ ఇస్తున్నారు? మీరు కిలోకి రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు? మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడిగితే గల్లా పట్టి నిలదీయండి అన్నారు. నమ్మించి గొంతు కోయడంలో కేసీఆర్ దిట్ట. ఇప్పుడు ఎన్నికలు లేవు, ఓట్ల కోసం మేము రాలేదు? మీ సమస్యలు తెలుసుకునేందుకే వచ్చాం. మోదీ ఇచ్చే పైసలు న్యాయంగా మీకు చేరేలా చేయడమే మా ధ్యేయం. ఇక బాంఛన్ బతుకులు వద్దు అన్నారు.

# బ్రాహ్మణ అపర కర్మశాలకు మంత్రి శంకుస్థాపన

సూర్యాపేట,మే2: జిల్లా కేంద్రంలో సకల సౌకర్యాలతో బ్రాహ్మణ అపర కర్మశాలను నిర్మిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. అందుకు గాను ఇప్పటికే 800 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి సీఎం కేసీఆర్ సహాయ నిధి నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. సూర్యాపేటలో నూతనంగా నిర్మించ తల పెట్టిన బ్రాహ్మణ అపర కర్మశాల భవన సముదాయానికి సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్నానపు ఘట్టాలు, భోజన శాలలతో పాటు వారి ఆచార వ్యవహారాలు ఉట్టి పడేలా అపర కర్మశాల నిర్మాణం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రాంతంలో బ్రాహ్మణులకు ఆదరణ పెరిగిందన్నారు. శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాల్లో దీప దూప నైవేద్యాలు పునరుద్ధరించడమే కాకుండా పూజారులకు గౌరవ వేతనం ఇచ్చి గౌరవించింది సీఎం కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో విలీనం అయినప్పటి నుంచి కృష్ణా, గోదావరి పుష్కరాలు అంటేనే ఇటు విజయవాడ, అటు రాజమండ్రి అన్నట్లు అప్పటి పాలకులు నిర్దేశించారన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఉద్యమ నేత కేసీఆర్ వారి



మోసాలను గుర్తించి అధికారంలోకి వచ్చిందే తడవుగా తెలంగాణలోనే కృష్ణా,గోదావరి పుష్కరాలు నిర్వహించారు. అంతేకాకుండా ఆయా పుష్కరాలలో బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేశారని మంత్రి జగదీష్ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, బ్రాహ్మణ సమాజం ప్రతినిధులు డాక్టర్ రామయ్య, డాక్టర్ రమేష్, చకిలం రాజేశ్వరరావు, కట్టెకోల పూర్ణ చందర్ రావు, శంకర మూర్తి, సుబ్రమణ్య శాస్త్రి, యం. వి.డి ప్రసాద రావు, మురళీధరా చార్యులు, వరదాచార్యులు, ఎల్లంబట్ల రమేష్, టేకులపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కొకైన్ పట్టివేత

హైదరాబాద్,మే2: శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. ఇద్దరు విదేశీయుల నుంచి దాదాపు రూ.80కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం చేసుకున్నట్టు డీఆర్ఐ అధికారులు వెల్లడించారు. టాంజానియా, కేప్టౌన్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా ఒక్కొక్కరి వద్ద 4కేజీల చొప్పన కొకైన్ బయటపడిందని తెలిపారు. కొకైన్ తరలిస్తున్న మహిళ, మరో వ్యక్తిని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ట్రాలీ బ్యాగ్ అడుగు భాగంలో కొకైన్ పెట్టి తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. డ్రగ్స్ తరలిస్తున్నట్టు పక్కా సమాచారం అందడంతోనే నిఘా పెట్టి తనిఖీ చేశామని డీఆర్ఐ అధికారులు వెల్లడించారు. బెంగళూరు, ముంబయి, హైదరాబాద్ ఎయిర్ పోర్టుల్లో వివిధ దేశాల నుంచి వచ్చిన వారి నుంచి జనవరి నుంచి ఇప్పటి వరకు 350 కిలోల కొకైన్ పట్టుకున్నట్టు డీఆర్ఐ అధికారులు తెలిపారు. దేశంలోని వివిధ ఎయిర్ పోర్టుల్లో పట్టుకున్న కొకైన్ విలువ అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం రూ.3,500 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. దీంతో పాటు 303 కిలోల కొకైన్ ట్యూటికోరిన్ పోర్టులో సీజ్ చేసినట్టు వివరించారు.

# అల్ప సంఖ్యాకుల సంక్షేమానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమం, వికాసానికి కేసిఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, కేసిఆర్ ప్రభుత్వం అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తున్న క్రమంలోనే, శాంతి భద్రతలు వర్ధిల్లుతున్నాయన్నారు.

మైనారిటీల సంక్షేమానికి దేశంలో మరెక్కడా కూడా లేనివిధంగా ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం 8ఏండ్లలో 11వేల 610కోట్లు ఖర్చు చేసిందన్నారు. 204 గురుకులాల ద్వారా మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నామని, విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు గాను 20లక్షల చొప్పున 1940 మందికి 341కోట్లను ప్రభుత్వం అందజేసిందన్నారు.10వేల మంది ఇమామ్, మౌజంలకు 5 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నామని, పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు షాదీ ముభారక్ ద్వారా రూ.1,00,116 లు ఉచితంగా అందజేస్తున్న విషయం గుర్తు చేశారు. .పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ నెలంతా భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని, నిష్ఠ, క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించడం ద్వారా ఓర్పు, సహనం, ఐకమత్యం, దయ, దాతృత్వం, శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం, కష్టసుఖాలను పరస్పరం పంచుకునే సద్గుణాలను మాసం నేర్పిందన్నారు.

## ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి రంగంలో

# భారీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ఈ–సిటీలో రేడియంట్ ఎలక్ట్రానిక్స్ యూనిట్లో మరో నూతన ప్లాంట్ను మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేడియంట్ కంపెనీ నుంచి 50 లక్షల టీవీలు తయారవ్వడం గర్వంగా ఉందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ కంపెనీ ఇది అని పేర్కొన్నారు. రేడియంట్ కంపెనీలో 3,800ల మందికి పైగా పని చేస్తున్నారని తెలిపారు. యూనిట్ ప్రారంభంలో సంవత్సరానికి 4 లక్షల టీవీలు తయారు చేద్దామని అనుకున్నప్పటికీ.. నెలకు 4 లక్షల టీవీలు తయారు చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఇది తెలంగాణకు గర్వకారణం అన్నారు. ఉద్యోగుల్లో 53 శాతం మహిళలు ఉండగా, 60 శాతం తెలంగాణ వారే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. రేడియంట్ కంపెనీ ప్రపంచ ప్రఖ్యాతి కలిగిన శ్యాంసంగ్, వన్ ప్లస్, పానసోనిక్, అమెజాన్ స్కైవర్త్, నోకియా, మోటోరోలా లాంటి వాటిని తయారు చేస్తుందని కేటీఆర్ తెలిపారు. మా కంపెనీ ఆదాయం 35 రెట్లు పెరిగిందని కంపెనీ యాజమాన్యం తెలిపిందన్నారు. ఈ ఆదాయం పెరగడానికి కారణం.. తెలంగాణలో ఉన్న సానుకూల వాతావరణం వల్లే తమ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందిందని వారు తెలిపినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. గత కొన్నేండ్ల నుంచి కరెంట్ కోతలు లేవు. కరెంట్ కోతలుంటే పరిశ్రమలు సరిగా నడవవు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కరెంట్ కోతలను అధిగమించాం. పరిశ్రమలకే కాకుండా అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో టెన్త్, ఇంటర్మీడియట్, ఐటీఐ చదువుకున్న పిల్లలను ఉద్యోగు లుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేటీఆర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ మరింత విస్తరిస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఫ్యాబ్ సిటీలో 15 వేల మంది ప్రత్యక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందు తున్నారు. రాబోయే సంవత్సర కాలంలో 15 వేల సంఖ్య 40 వేలకు చేరుకోబోతుందన్నారు. శేరిలింగంపల్లిలో ఇటీవలే ప్రపంచంలోనే రెండో అతిపెద్దదైన గూగుల్ క్యాంపస్కు శంకుస్థాపన చేశామన్నారు. కొత్తూరులో లిక్విడ్ డిట్జర్జ+ంట్



యూనిట్ను ప్రారంభించామన్నారు. ఈ రకంగా తెలంగాణలో సాఫ్ట్వేర్, హార్డ్వేర్ రంగాలతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు అన్ని రంగాల్లో బహుముఖంగా దూసుకుపోతున్నామని చెప్పారు. రాబోయే 10 సంవత్సరాల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో దాదాపు రెండున్నర లక్షల కోట్లు ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా ఎదగాలని, 16 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. వ్యాపారానికి తెలంగాణలో సానుకూల వాతావరణం ఉంది. స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు తెలంగాణలో ఉన్నారు. హైదరాబాద్ చుట్టూ మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాలకు మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేటీఆర్ తెలిపారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

### 15 నియోజకవర్గాల్లో అదనంగా 15సెంటర్లు

### మంత్రి తలసాని వెల్లడి

హైదరాబాద్,మే2: ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ లకు అదనంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంఎల్ఏ ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్ధులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ ల ఏర్పాటు, నిర్వహణ పై హోంమంత్రి మహమూద్ అలీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ లు ఎంఎస్ ప్రభాకర్, స్టీఫెన్ సన్, సురభి వాణిదేవి, ఎంఎల్ఏ లు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సాయన్న, రాజాసింగ్, జాఫర్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ శర్మన్, బిసి వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ అలోక్, డిప్యూటీ డైరెక్టర్ ఆశన్న, ఎస్సీ కార్పోరేషన్ డీడీ రామారావు, మైనారిటీ వెల్ఫేర్ డీడీ ఖాసీం, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్ధులలో అనేక మంది నిరుపేదలు వేలాది రూపాయల ఫీజులు చెల్లించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నారని, వారిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కేంద్రాలకు హాజరయ్యే అభ్యర్ధులకు ఒక్కొకరికి నెలకు 5 వేల రూపాయల వరకు ఫుడ్, ట్రాన్స్ పోర్ట్ ఖర్చుల కోసం చెల్లిస్తుందని తెలిపారు. ఒక్కో బ్యాచ్ కు 100 మంది చొప్పున మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అనుభవజ్ఞులైన వారితో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గాలలో బీసీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఏప్రిల్ 27 వ తేదీ నుండి గ్రూప్ –1 శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు జేడీ అలోక్ కుమార్ వివరించారు. అదేవిధంగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్ధులకు మే 7 వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మైనారిటీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో చార్మినార్ లోని ఉర్దూ మాస్కాన్ హాల్ లో ఏర్పాటు చేసిన సెంటర్ లో మే 6 వ తేదీ నుండి తరగతులు ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిజాం కళాశాల లో ఏర్పాటు చేసిన సెంటర్ లో ఏప్రిల్ 29 వ తేదీ నుండి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని తెలిపారు.



## నకిలీ పత్తివిత్తన విక్రేతల అరెస్ట్

హైదరాబాద్,మే2: నకిలీ బీటీ–3 పత్తి విత్తనాలు అమ్ముతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎల్బీనగర్ ఎస్వోటీ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక నుంచి తెచ్చి తెలంగాణలో అమ్మేందుకు యత్నించారు. 15 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## వరంగల్ జిల్లాలో ఘరానా మోసం

వరంగల్,మే2: జిల్లాలో మరో ఘరానా మోసం చోటు చేసుకుంది. వరంగల్ లేబర్కాలనీ టీఆర్టీ కాలనీలో ఒక చిట్టీల నిర్వాహకుడు సుమారు రూ. 30 కోట్లతో ఉడాయించాడు. గత దశాబ్దాకాలంగా కాలనీలో మూడెడ్ల వెంకటేశ్వర్లు చిట్టీలను నిర్వహిస్తూ స్థానికులను నమ్మించాడు. కల్పవల్లి అసోసియేట్స్ పేరుతో ఒక కంపెనీ ప్రారంభించాడు. చిట్టీల నిర్వహణ సక్రమంగా ఉండడంతో పలువురు వడ్డీ ఆశతో రూ.లక్షలు ఆయనకు ఇచ్చారు. కొద్ది కాలంగా చిట్టీలు ఎత్తుకున్న వారికి, డిపాజిట్ దారులకు డబ్బులు ఇవ్వడం ఆలస్యం కావడంతో బాధితులు ఆయన ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల డబ్బుల కోసం నిలదీయడంతో కంపెనీ లాస్లో ఉందనే సమాచారాన్ని వెంకటేశ్వర్లు సభ్యులకు చేరవేశాడు. ఈ విషయం తెలియడంతో సభ్యులు అతడి ఇంటికి వెళ్లారు. మూడు రోజుల క్రితం దేవుని దర్శనానికి వెళుతున్నట్లు స్థానికంగా చెప్పి ఏపీకి వెళ్లాడు. అక్కడ నుంచి సభ్యులందరికి ఐపీ నోటీసులు పంపాడు. దీంతో బాధితులు లేబర్ కాలనీలో ఉన్న అతని ఆఫీసు ముందు ఆందోళన చేపట్టారు. 600 మంది నుంచి చిట్టీల రూపంలో వెంకటేశ్వర్లు డబ్బులు వసూలు చేశాడు. అనంతరం వారిని మోసం భారీగా నగదుతో పారిపోయాడు. విషయం తెలిసిన బాధితులు లేబర్ కాలనీలోని యాజమాని ఇంటి ఎదుట నిరసనకు దిగారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రంజాన్ ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి



జగిత్యాల మే 02 (ప్రజామంటలు): రంజాన్ పర్వదినంను పురస్కారించుకొని ఈద్గా, టి.ఆర్ నగర్, ఎల్.ఎల్ గార్డెన్, ఫిల్టర్ బెడ్, ఖిల్లలో ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పరిశీలించినారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయుటకు అధికారులకు తెలిపారు. అలాగే యం.సి.హెచ్. వద్ద పారిశుధ్య పనులను పరిశీలించినారు. వీరి వెంట డి.ఈ. రాజేశ్వర్, ఏ.ఈ. శరణ్ తేజ, యస్.ఐ. అశోక్, రాము మరియు సిబ్బంది ఉన్నారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి**



కరీంనగర్ మే 02 (ప్రజామంటలు): కుల మతాలకతీతంగా, సోదర భావాన్ని, దైవ భీతిని పెంపొందించే మాసం పవిత్ర రంజాన్ మాసం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి మండలం చింతకుంట మస్జిద్ లో హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావాతే ఇఫ్తార్ విందుకు కోమటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.... రంజాన్ సంస్కృతి సాంప్రదాయాలకు, నిదర్శనమని, ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం, భారత దేశ ఔన్నత్యమన్నారు. కరీంనగర్ నగరం అన్ని సంస్కృతి, సాంప్రదాయాల కలయిక అని, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణోత్ శ్రవణ్ నాయక్, శహింషా, నదీమ్, చింతకుంట మస్జిద్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.




దళిత బంధు రాజకీయాలకు అతీతంగా అందరికి ఇవ్వాలని కెవిపిఎస్ స్టేషన్ ఘనపూర్ మండల కమిటీ అధ్వర్యంలో ఎం.ఆర్వో ఆఫీస్ ముందు ధర్నా. పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్, మంద మహేందర్, చిలుముల్ల భాస్కర్, మారపాక రమేష్, బొంకూరి సురేష్, దైద అనిల్ మంద రంజిత్, మెడ విశాల్, జీడీ నాగరాజు, బొంకురి వంశీ, పిన్నింటి అరుణ్ కుమార్.

## ఏపీ మంత్రి రజని ముదిరాజ్‌కు ఘనసన్మానం



సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు): ఆంధ్రప్రదేశ్ నూతన వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగా ఇటీవల నియమితులైన విడదల రజని ముదిరాజ్ ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. జాతీయ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ముదిరాజ్ జాతిరత్న కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి భారీగా ముదిరాజ్ సంఘ నాయకులు తరలివచ్చారు. ఈసందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ....ముదిరాజ్ ఆడబిడ్డ రాష్ట్ర కేబినేట్ మంత్రిగా ఎంపిక కావడం ముదిరాజ్ జాతికి గర్వకారణంగా ఉందన్నారు. జనాభాలో మెజార్టీ శాతం ఉన్న ముదిరాజ్ లకు సరైన న్యాయం కలగచేయాలని ఆయన రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్, దొడ్డ సదానంద్, జగదీశ్వర్రావు ప్రసాద్, పొట్లకాయల వెంకటేశ్వర్లు, తలారి శ్రీకాంత్, టి. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి మెడికల్ కెమిస్ట్ హ్యాండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మెట్ పల్లి మే 02 (ప్రజామంటలు): మెట్ పల్లి మెడికల్ కెమిస్ట్ హ్యాండ్ డ్రగిస్ట్ నూతన కార్యవర్గ సమావేశం ప్రమాణ స్వీకారం కార్యక్రమం మహాజన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షులుగా గాజంగి సుదర్శన్, సెక్రెటరీగా బండారి విజయకృష్ణ, కోశాధికారిగా చిలువేరి శ్రీనివాస్, ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు దొంతుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సామల గోవర్ధన్ సాగర్, అడిషనల్ సహాయ కార్యదర్శులు హరీష్, రఘురాం, అశోక్, నరేష్, ఆర్గనైజర్ సెక్రటరీ గాజంగి రామకృష్ణ, సహాయ కోశాధికారి రవి కిషోర్, నూతన కార్యవర్గం ఎన్నికైన వీరిని మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నరసయ్య, మెట్ పల్లి మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ సభ్యులు నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లను ఘనంగా సన్మానం చేశారు. జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి నరసయ్య మాట్లాడుతూ.... దేశ రాష్ట్రంలో కరోనా విజృంభించిన టైంలో కూడా మెడికల్ షాపులు ఉదయం నుండి రాత్రి వరకు తెరిచి ప్రాణాలకు తెగించి రోగులకు మందులు సరఫరా చేసిన సేవ రాష్ట్రంలో గానీ దేశంలో కానీ ప్రజలు ప్రతి మెడికల్ దుకాణ సముదాయం యజమానిని ప్రతి ఒక్కరూ అభినందించారని అన్నారు. మెడికల్ అసోసియేషన్ లో కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నరసయ్య, వడ్లకొండ రవీందర్, కొత్త పల్లి శ్రీనివాస్, దయాకర్, ఫారూఖ్, హుస్సేన్, లక్ష్మణ్, లక్ష్మీ, నారాయణ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయవద్దు

**ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి విగ్రహ మార్పుపై తొందరవద్దు**

**మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి**



సికింద్రాబాద్ మే 02 ( ప్రజామంటలు): సికింద్రాబాద్ లోని 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉజ్జయిని మహాంకాళి ఆలయంలో అమ్మవారి మూల విగ్రహం ముందు మరో పెద్ద విగ్రహాన్ని పెట్టడానికి నిర్ణయించడం భక్తుల మనోభావాలకు భంగం కలిగించడమే నని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉజ్జయిని మహాంకాళి ఆలయాన్ని సందర్శించి, ఆలయ అధికారులతో మాట్లాడారు. ఈసందర్భంగా మీడియాతో మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ....శతాబ్దాల తరబడిగా లేని విగ్రహ మార్పు అవశ్యకత ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ప్రాచీన ఆగమశాస్త్ర ప్రకారం నిర్మించబడిన ఆలయంలో ఎవరికి వారు ఇష్టంగా విగ్రహాల మార్పు చేయడం తగదన్నారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారంటే ఒక రూపం ఇప్పటికే భక్తజన కోటి గుండెల్లో స్థిరపడిపోయిందని, ఈ నేపద్యంలో కొందరు అమ్మవారి విగ్రహ మార్పు కు ప్రయత్నించడం సరికాదన్నారు. ఏదైన ఉంటే ఆగమశాస్త్ర పండితులతో చర్చించాలని సూచించారు. పుష్పగిరి పీఠాధిపతి సలహాలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కొందరి ఒత్తిడికి తట్టుకోలేక ఆలయ అర్చకులు, సిబ్బంది అయిష్టాంగానే అమ్మవారి రెండోవిగ్రహ ఏర్పాటు చేసే పత్రాలపై సంతకాలు చేశారని ఆయన ఆరోపించారు. ఎండోమెంట్ అధికారులు ఇప్పటికైన ఆగమశాస్త్ర ప్రకారం అందరితో చర్చించి, నిర్ణయాలు తీసుకోవాలని, ఏకపక్షంగా చేయవద్దని హితవు పలికారు.

# పెన్షనర్స్ సమస్యలపై రాజీ లేని పోరాటం



జగిత్యాల మే 02 (ప్రజామంటలు) : పెన్షనర్ల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం రాజీ లేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీ ఎన్జీవో భవన్ సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షుడుగా జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ను జిల్లా ప్రతినిధులు ఘన%శీ%గా సన్మానించారు. అనంతరం గాజుల నర్సయ్య మాట్లాడుతూ తమ సంఘం టీ ఉద్యోగ జేఏసీ అనుబంధంగా ఉందనీ, టీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ల యుక్తంగా ముఖ్య మంత్రికి చేసిన వినతి మేరకు క్వాంటం పెన్షన్ తదితర ప్రయోజనాలకు ఉత్తరువులు జారీ అయిన విషయాలను వివరించారు. పెన్షనర్స్ కు తెలంగాణ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరామన్నారు. అలాగే ప్రతి నెలా ఫస్ట్ తారీకునే పెన్షన్ డబ్బులు అందజేయాలనీ రాష్ట్ర మంత్రి హరీష్ రావు ను కోరగా స్పందించారని, ఈ నెల ఉద్యోగులకు, పెన్షనర్లకు త్వరగా వేతనాలు, పెన్షన్లు అందేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించడానికి టీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మామిల్ల రాజేందర్ సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లాలో పలువురి మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లుల క్లియరెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వినతి మేరకు చేయించమన్నారు. అనంతరం జిల్లా టీ ఎన్జీఓ అధ్యక్షుడు భోగ శశిదర్ , జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ యుక్తంగా కలెక్టరేట్ లో కలెక్టర్ రవి నీ కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహయ అధ్యక్షులు రఘుపతి, హన్మంత రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానంద, జగిత్యాల అధ్యక్షుడు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, మహిళా కార్యదర్శి కరుణ, అశోక్ రావు, మనోహర్ రావు,విద్యా సాగర్, సత్యనారాయణ, రాజ్ మోహన్, నారాయణ, జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



కరీంనగర్ రూరల్ మే 02 (ప్రజామంటలు): గంగాధర మండలం మంగపేట ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగఅభ్యర్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, సీపి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.... కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.... ఇది అతిపెద్ద ఉద్యోగ నోటిఫికేషన్ అని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిందని అన్నారు. నీళ్ళను సాధించుకున్నాం. నిధుల వరద కొనసాగుతుంది. నియామకాలు భారీగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఉచిత శిక్షణ కు వచ్చే అభ్యర్థులకు ఉచిత పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఎంత మంది వచ్చిన వారందరికీ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగిత్యాలలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



జగిత్యాల ప్రతినిధి మే 02 (ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనందుకు జగిత్యాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రలోని అంబేద్కర్ చౌరస్థలో సోమవారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కచ్చు హరీష్ ల ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా గుండా మధు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థుల పోరాటాలు మరువలేనివని, వారు లేకుంటే ఉద్యమం తీవ్రస్థాయిలో ఉండేది కాదన్నారు. ఉద్యమాల గడ్డ అయిన ఉస్మానియా యూనివర్సిటికి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పర్యటనను ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని ప్రభుత్వం తీరుపై మధు మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మే 7 న ఓయూ లోకి రాహుల్ గాంధీని అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ నక్క జీవన్, బండ శంకర్, గాజుల రాజేందర్, పులి రాము, శ్రీరాముల గంగాధర్, లైశెట్టి విజయ్, బీరం రాజేష్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ సింగర్, నటి నాగలక్ష్మి కి ఘన సన్మానం



జనగామ మే 02 (ప్రజామంటలు): ప్రముఖ యూట్యూబ్ సింగర్, నటి సుంకోజు నాగలక్ష్మి కి కవులు, కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆఅధ్వర్యంలో సోమవారం స్థానిక భవాని నగర్ లో ఘనంగా సన్మానం చేశారు. ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు కళాకారులు మాట్లాడుతూ....చిన్నతనం నుండి చక్కని ప్రతిభ కనబరిచిన నాగలక్ష్మి గాయనిగా, నటిగా, యాంకర్ గా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందడం అబినందనీయమని అన్నారు. 50 పైగా వీడియో పాటలు, నటనలో నైపుణ్యం ప్రదర్శించారని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రేక్షకులకు చేరువయ్యారని కొనియాడారు. భవిష్యత్తులో మరింతగా కళారంగంలో ఎదిగి ఒదిగి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీత సుంకోజు నాగలక్ష్మి మాట్లాడుతూ.... నన్ను ఆదరించి గౌరవించి అభిమానించి చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారిలో తెలంగాణ హరికథ కళాకారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు బొడిగె లక్ష్మీనారాయణ భాగవతార్, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు దక్షిణమూర్తి, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, దళిత రత్న గుగ్గిళ్ల నర్సయ్య, టిపా కార్యదర్శి చిలుమోజు సాయికిరణ్, దాండియా నృత్య కళాకారిణి బాల్నె నీరజ, జరసం కార్యదర్శి అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



కోహెడ మే 02 (ప్రజామంటలు): కోహెడ మండలం తంగాళ్లపల్లి గ్రామంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ ఆర్షణపల్లి ముని తల్లీ లక్ష్మీ చనిపోగా వారి కుటుంబ సభ్యులను, మరియు కోహెడ మండల కేంద్రంలో సీపీఐ నాయకుడు ముంజ తిరుపతి కూతురు మరణించగా వారి కుటుంబ సభ్యులను, అలాగే నారాయణపూర్ గ్రామంలో కానుగారి రాజిరెడ్డి, కుమారుడు సాయికుమార్ రెడ్డి చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల బలమల్లు, కనుకుంట్ల శంకర్, మండల సహాయ కార్యదర్శి బోనగిరి శంకర్, ముంజ గోపి, తదితరులు ఉన్నారు.



జగిత్యాల రూరల్ మండల పోరండ్ల గ్రామ టీఆరెఎస్ నాయకులు నక్క హరీష్ పోరండ్ల గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా అంబేద్కర్ సంఘ నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేయగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో జరిగే గంగమ్మ తల్లి జాతర, బోనాల పండుగ మహోత్సవానికి హాజరు కావాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన లక్ష్మీపూర్ గ్రామ గంగపుత్రులు, టీఆరెఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్వందుల నగేష్.



రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రార్థనలు జరిపే ఈద్గాను పరిశీలించి, పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, పట్టణ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు దావ సురేష్, మైనార్టీ నాయకులు, అధికారులు



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా వరంగల్ లో మే 6 న జరిగే " రైతు సంఘర్షణ సభ" విజయవంతం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కార్యకర్తల సమావేశం లో తీర్మానం చేసిన శాసన మండలి సభ్యులు టీ. జీవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు,

## మానాల లో ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ చేసిన - వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య



రుద్రంగి, మే 02 (ప్రజమంటలు): రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రుద్రంగి మండల వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య అన్నారు. సోమవారం రుద్రంగి మండలం మానాల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న రంజాన్ తోఫాలను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య మాట్లాడుతూ.... పండుగ ఏదైనా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లకు బట్టలు ఇవ్వడం ఒక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గొప్పతనమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కు వంశీ, కార్యదర్శి బాబు, అంబార్ సింగ్, బొల్లోజి రవి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత వల్ల సీపీఐ జనగామ జిల్లా మహాసభలు వాయిదా

**జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి**

జనగామ మే 02 (ప్రజామంటలు): మే 4, 5 తేదీలలో జరగాల్సిన సీపీఐ 3వ మహాసభలను ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వాయిదా వేశామని జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి తెలిపారు. సోమవారం జనగామ గబ్బేట గోపాలరెడ్డి భవనంలో పార్టీ జిల్లా సమితి సమావేశం రావుల సాధానందం అధ్యక్షతన జరిగిన సమావేశములో రాజారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో రాబోయే కాలంలో కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణకు ఈ మహాసభలో చేర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోవడానికి ఎంతో ప్రశాంతత అవసరమని, కానీ నేడు ఎండల వేడి తీవ్రత 44 డిగ్రీల వరకు ఉన్నందున ప్రదర్శన గాని ప్రతినిధుల సభ జరపడం గాని సరియైనది కాదని భావించి వాయిదా వేశామని తెలిపారు. మే నెల చివరలో జరిగే మహాసభల నిర్వాహణకు ఉద్యమ శ్రేయోభిలాషులు, అభిమానులు, దాతలు ఈ మార్పును గుర్తించి, పెద్ద ఎత్తున మహాసభలు జరపడానికి చేయూతనిస్తారని, ఆదరిస్తారని రాజారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

జనగామ మే 02 (ప్రజామంటలు): ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నుండి 50 విజ్ఞప్తులు స్వీకరించారు. జిల్లాలోని పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన దశరథ్ తనకు రెండు కాళ్ళు పనిచేయవని ఇద్దరు ఆడపిల్లలు వున్నారని కుటుంబ పోషణకు ఇబ్బందులు గా ఉన్నందున పింఛను మంజూరు చేయాలని విజ్ఞప్తి అందజేశారు. అదేవిధంగా దేవరుప్పుల మండల కేంద్రనికి చెందిన చింత చంద్రబాబు వృద్ధాప్య పింఛన్ కు అర్హత పొంది ఉన్నందున పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు. అదే కుటుంబానికి చెందిన చింత రాజు మానసిక దివ్యాంగుడు గా ఉన్నందున భార్య పిల్లలు వదిలేసి వెళ్లిపోయారని కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నందున పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... అర్హులైన వారికి త్వరలోనే పింఛన్లు మంజూరవుతాయని తెలియజెప్పారు. ఈ గ్రీవెన్స్ డే లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలి

జనగామ మే 02 (ప్రజామంటలు): ముస్లిం సోదరులు రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సందర్భంగా జరుపుకునే ఇఫ్తార్ ఐక్యతకు నిదర్శనం అని, అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉంటాయన్నారు. మతసామరస్యం పాటిస్తూ సర్వ మతాల సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మైనారిటీ పాఠశాలల ఏర్పాటు ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తున్న దన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ అతి పెద్దద ని ముస్లిం సోదరులు ఈ పండుగను ఘనంగా జరుపుకునేలా పెద్ద పీట వేస్తూ ఇఫ్తార్ లకు నిధులు మంజూరు చేయడంతో పాటు రంజాన్ తోఫా అందిస్తున్నదని పేర్కొన్నారు.



మే 6 నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు, కథలాపూర్ లోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేసి, పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగా వెళ్ళాలని సూచించిన ప్రిన్సిపాల్ టి. నరేష్.

# నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్

**భూక్య తిరుపతి నాయక్**



కరీంనగర్ రూరల్ మే 02 (ప్రజామంటలు): చింతకుంట గ్రామం జిట వేణి సునీత అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో అప్పుచేసి వైద్యం చేయించుకోగా లక్షా 70 వేల రూపాయలు కావడంతో చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్న సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి లక్ష రూపాయల చెక్కును అందించారు. చెక్కును చింతకుంట ఎంపిటిసి సుడా డైరెక్టర్ భూక్య తిరుపతి నాయక్ టిఆర్ఎస్ యువజన నాయకుడు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి తో కలిసి స్వయంగా సునీత ఇంటికి వెళ్లి చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని అప్పుల పాలై అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం వారిని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం నిధుల నుండి లక్షలాది మందికి ఆదుకోవడం జరుగుతుందని సీఎంఆర్ఎఫ్ అంటే పేద ప్రజలకు వరం లాగా ఉపయోగపడుతుందని అన్నారు ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రికి దీనికి సహకరించిన గంగుల కమలాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న సునీత మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు అందించినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని దీనికి సహకరించిన కమలాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే హాలిడే కాని మేడే కూడ నాకు వర్కింగ్ డే అంటున్న ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్ మే 02 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో మేడే రోజు తన నియోజకవర్గ ప్రజలకోసం ప్రజా కార్మికుడిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఉదయం 6:00 గంటలకే ప్రజల ఇంటి వద్దకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి మేడే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నారని ఇంటి ఇంటికి తెలుపుతు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు చీరలు, సిఎంఆర్ఎఫ్ చెక్కులని టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తూ మరియు ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ పరిష్కారమార్గం చూపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్, రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, మండల కోఆప్షన్ సయ్యద్ తాజోద్దీన్, గ్రామ కోఆప్షన్స్ కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

జనగామ మే 2 ( ప్రజామంటలు): టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జనగామ మహిళ కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా ఆధ్వర్యంలో కె.సి.ఆర్. దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన సందర్భంగా వైస్ ఛాన్సలర్ అధికార టీఆర్ఎస్ పార్టీ ఒత్తిళ్లకు లోనై అనుమతి జాప్యం చేస్తున్న నేపథ్యంలో కెసిఆర్ మొండి వైఖరిని ఖండిస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ తగలబడుతున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అడ్డుకోవడం అధికార పార్టీకి కుమ్ము కాస్తున్నట్లు పోలీసుల తీరు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాబోతుందనే భయంతో, సీఎం కెసిఆర్ కుట్రలో పావుగా వైస్ ఛాన్సలర్ రాజకీయ కోణంలో రాహుల్ గాంధీ కార్యక్రమానికి అనుమతి నిరాకరించారని ఇది కెసిఆర్ ప్రభుత్వ పిరికిపంద చర్యని, అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి జనగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జనగామ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, ఎం.పి.టి.సి చౌడరం సలేంద్ర మహేశ్వరి, మునిబేగం, జిల్లా నాయకులు బడికె కృష్ణ స్వామి, రంగు రవి, కాముని శ్రీనివాస్, పట్టూరి శ్రీనివాస్, సలేంద్ర, శ్రీనివాస్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, జనగామ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వేముల మల్లేశం, మాజిద్ మీర్జా, తాటి కనుకస్వామి, మహేశ్వరం శ్రీనివాస్, పిట్టల రాజు జనగామ మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు గదె అనిల్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యాసిన్, జనగామ నియోజకవర్గ సోషల్ కో కన్వీనర్ ఫయాజ్, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షులు కందుల రాజు, బత్తిని నిఖిల్, సౌద మహేష్, బెజడి హరీష్, పాముకుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు, లేఅవుట్ అనుమతి లేని వెంచర్లను తక్షణమే తొలగించాలని మున్సిపల్ ఆఫీస్ ముందు సిపిఐ ధర్నా

**మామూల్ల మత్తులో సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్, అధికారులు**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్**

హుస్నాబాద్ మే 02 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గంలోని చుట్టూ పక్కల ఉన్న రోడ్డులల్లో ఉన్న పంట పొలాలను సైతం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు కోమ్ముకాస్తు మాముల్లకు అలవాటు పడిన అధికారులు ఇంత జరుగుతున్నా ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. సోమవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో పురపాలక సంఘం ఆఫీస్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ద ఈ సందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ.... మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి, వెంచర్లు చేపడుతున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వానికి వచ్చి ఆదాయానికి భారీ ఎత్తున గండి కోరుతున్నారని అవినీతి అధికారుల పనితీరు వల్లా ప్రభుత్వానికి అధికారులు చెడ్డపేరు తేస్తున్నారని ఇలాంటి అధికారుల పనితీరుపై స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కు అనేక సార్లు ఫిర్యాదులు చేసినా జిల్లా పాలన అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని టిఆర్ఎస్ ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరగడం లేదని అన్యాయం రాజ్యమేలుతోందని దుయ్యబట్టారు. పట్టణం అక్రమ నిర్మాణాలను వెంటనే తోలగించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ లేకుండా వెంచర్లు చేపడుతున్నా, సబ్ రిజిస్ట్రార్ అక్రమాలకు అంతులేకుండా ఓకే రోజు లెక్కకు మించి భూములను రిజిస్ట్రేషన్ చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఇలాంటి అవినీతి అధికారులపై నిఘా పెట్టి జిల్లా కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కోహెడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి ఎగ్గోజు సుదర్శన్ చారి, తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మి నారాయణ, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు యాద పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమరస్వామి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, తోట అయిలయ్య, తగరపు స్వామి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె సుజిత్ కుమార్, ఎఐవైఎఫ్ మండల నాయకులు ఏలురి సాయి ప్రసాద్ రెడ్డి, పున్న సాయి, మహిళ నాయకురాలు పోగుల నవ్య, శ్రీపాద స్వరూప, పోదిల లక్ష్మి, పోదిల రమ, పొదిల గాయిత్రి, నాగిల్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ గేటు ముందే జర్నలిస్ట్ పై దాడి

**సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పై హత్యాయత్నం**

**వైస్ ఎంపిపి, సర్పంచ్ భర్త తో పాటు పలువురిపై కేసు నమోదు**

**సిసి ఫుటేజి ఆధారంగా దాడిలో పాల్గొన్న అందరిపై కేసు నమోదు చేయాలి**

**307 సెక్షన్ పెట్టాలని బాధితుని విజ్ఞప్తి**




బుగ్గారం మే 02 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ గేటు ముందే సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పై బుగ్గారం మండల వైస్ ఎంపిపి, సర్పంచ్ భర్త తో పాటు పలువురు దాడి చేసి హత్యాయత్నం కు పాల్పడ్డారు. బాధితుని పిర్యాదు మేరకు బుగ్గారం ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుగ్గారం మండల వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు, సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మామ మూల శంకరయ్య, సర్పంచ్ సమీప బంధువు నగునూరి శ్రీనివాస్ (గౌడ్) అలియాస్ స్వామి, సర్పంచ్ అనుచరుడు కండ్లే అనిల్ లపై ఇపిసి సెక్షన్ 341, 323, 506, ఆర్ డబ్లు 34 ల ప్రకారం కేసు నమోదు చేశారు. బాధితుని పిర్యాదు కథనం ప్రకారం జర్నలిస్ట్ వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం బుగ్గారం పోలీస్ స్టేషన్ కు కొంత సమాచార సేకరణ నిమిత్తం సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి వెళ్లారు. పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వస్తుండగా అప్పటికే కాపు కాసి వేసి చూస్తున్న బుగ్గారం సర్పంచ్, వైస్ ఎంపిపి, గ్రామపంచాయతీ పాలకవర్గం, వర్గీయులు మూకుమ్మడిగా పోలీస్ స్టేషన్ గేటు ముందే దాడికి దిగారు. చుక్క గంగారెడ్డి ని హత్య చేసే ప్రయత్నం చేశారు. సమయానికి పోలీస్ స్టేషన్ లో ఉన్న కానిస్టేబుళ్ళు వచ్చి దాడికి పాల్పడ్డ వారిని చెదరగొట్టి చుక్క గంగారెడ్డి ప్రాణాలను కాపాడారు. బుగ్గారం గ్రామపంచాయతీ లో జరిగిన నిధుల దుర్వినియోగాన్ని ఒక జర్నలిస్ట్ గా, ఒక సమాచార హక్కు చట్టం కార్యకర్తగా ప్రజల పక్షాన నిలిచి బహిర్గతం చేసినందుకే కాపు కాసి, కుట్ర పూరితంగా, పథకం ప్రకారమే తనపై హత్యాయత్నం చేశారని బాధితుడు చుక్క గంగారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ లోని సిసి కెమెరా రికార్డుల ప్రకారం దాడిలో పాల్గొన్న వారందరిపై కేసు నమోదు చేయాలని, 307 సెక్షన్ తో పాటు, మూకుమ్మడి, కుట్రపూరిత దాడిగా ఇతర సంబంధిత సెక్షన్ లు కూడా చేర్చి నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు చుక్క గంగారెడ్డి పోలీస్ అధికారులను కోరారు.

# శాస్త్రీయత విధానంతో సాగుచేస్తే లాభాలు సాధించవచ్చు



జగిత్యాల ఏప్రిల్ 02 (ప్రజామంటలు): శాస్త్రియత విధానంతో సాగు చేస్తే లాభాలు సాధించ వచ్చని ఎమ్మెల్యే సంజయ్, జడ్పీ చైర్ పర్సన్ వసంత అన్నారు. పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం జగిత్యాల వారి ఆధ్వర్యంలో మామిడి కోత అనంతరం యాజమాన్యం, మార్కెటింగ్ మరియు ఎగుమతులపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.... జగిత్యాల కేంద్రంగా మామిడి పంట సమస్యలపై సెమినార్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. శాస్త్రియత విధానంతో సాగు చేస్తే లాభాలు సాధించవచ్చు అని, ముఖ్యమంత్రి వ్యవసాయం లో చేస్తున్న సంస్కరణలు, సాగు అనుకూల నిర్ణయాలు వల్ల తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది అభ్యుదయ రైతులు వినూత్న పంటల వైపు దృష్టి మరలస్తున్నారు అని, పంట మార్పిడి, వ్యవసాయ అధికారుల సలహాల,వ్యవసాయ అనుబంధ వ్యాపారం వల్ల రైతులు లాభాలు పొందుతారని అన్నారు. ప్రతి 5 వేల ఎకరాలకు వ్యవసాయ అధికారులను నియమించి, రైతు వేదికలను నిర్మించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో అన్ని రకాల పంటలకి అనువైన ప్రాంతం జగిత్యాల అని రైతుల దోరణిలో మార్పు కలిగిందని అన్నారు. కాళేశ్వరం, 24 గంటలు కరెంట్ ద్వారా సాగునీటి విస్తీర్ణం పెరిగింది అని అన్నారు. దయగల ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బంధు ఇస్తూ రైతుల పక్షపాతిగా మరి ధైర్యంగా వడ్లు కొంటానని మాట ఇచ్చారని అన్నారు. రైతులు కొంత శాస్త్రీయంగా, కొంత శాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలనీ వ్యవసాయంలో లాభాలు పొందాలని ఆకాంక్షించారు. రైతు వేదికలను వినియోగించుకొని అవగాహనా కార్యక్రమం నిర్వహించు కోవాలనీ రైతులు ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధ్యమే అని, మధ్యవర్తుల ప్రమేయం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు వెంకట్ రావు, ఏడిఆర్ ఉమాదేవి, ఎంపీపీ పాలెపు రాజేంద్ర ప్రసాద్, ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు, అగ్రికల్చర్, హర్టికల్చర్ డిఏఓలు సురేష్, ప్రతాప్ సింగ్, పాక్స్ ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, రాజలింగం, రైతు బందు సమితి నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, జంబర్తి శంకర్, శాస్త్రవేత్తలు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



రుద్రంగి మే 02 (ప్రజామంటలు): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన సోమవారం సాయంత్రం రుద్రంగి మండలం విరుని తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లవుడియ్యా తండా కు చెందిన లవుడియ్య రాజు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం మైంది. ఇంట్లో నుండి ఒక్కసారిగా పెద్దపెద్ద మంటలు ఎగిసిపడ్డాయి. గమనించిన చుట్టుపక్కల వారు స్థానికులు ఒక్కసారిగా పెద్ద పెద్ద కేకలు వేస్తూ మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదం ఆ కుటుంబానికి కట్టుబట్టలే మిగిల్చాయి. బాధితుడు లవుద్య రాజు కాలిపోయిన ఇంటి వద్ద కన్నీటి పర్యమవుతున్న తీరు ప్రతి ఒక్కరిని కలచివేసింది. ప్రమాదంలో సుమారు ఇంటి పై కప్పుతో పాటు వాసాలు, నిత్యావసర సరుకులు, రెండు తులాల బంగారంతో పాటు బీరువాలో ఉన్న రూ. 80.000 ఆస్తి నష్టం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి తహశీల్దార్ ద్వారా తక్షణ సహాయం కింద రూ. 8,000 చెక్కుతో పాటు వంట సామగ్రి, 50 కేజీల బియ్యం బాధిత కుటుంబానికి అందించారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా మంత్రి ప్రశాంత్ రెడ్డి తో మాట్లాడుతాని భరోసా కలిపించారు.

# తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దేవరుప్పులలో అలరించిన కళాప్రదర్శనలు



జనగామ మే 2 (ప్రజామంటలు): మరుగున పడుతున్న జానపద కళలను వెలికి తీసి ప్రోత్సాహం అందించడానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కార్యక్రమాల నిర్వహణ కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతోంది. డైరెక్టర్ మామిడి హరికృష్ణ అందిస్తున్న చేయూతకు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం కళ్యాణ ఉత్సవాలను పురస్కరించుకుని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రోత్సాహంతో, తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో స్థానిక కళాకారులచే కళా ప్రదర్శనలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తి పాటలు ఆర్కెస్ట్రా, కోలాట నృత్యం, జానపద గేయాల కళాప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కళాప్రదర్శనలో చిలుమోజు సాయికిరణ్,యుట్యూబ్ ఫేమ్ సింగర్ సుంకోజు నాగలక్ష్మి, గట్టగల్ల సంజీవ, మాచర్ల రమేశ్, బొడిగే లక్ష్మి నారాయణ, లగిశెట్టి ప్రభాకర్, కిరణ్ కుమార్,బాల్నె నీరజ, వుప్పల వసంత, డోలక్ నవీన్, ప్యాడ్ వినోద్ పాల్గొన్నారు.

# మాణిక్యాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు): మండలంలోని మాణిక్యాపూర్ లో ఎమ్మెల్యే సిడిపి నిధుల నుండి రూ. 3 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు, మురికి కాలువల పనులు ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జడ్పీటీసీ వంగ రవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహాయ సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్, గ్రామ సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ గోపిశర్మ, ఎంపీఓ నాగరాజు, రైతుబంధు కో.ఆర్డినేటర్ మ్యాక లాజరస్, గ్రామ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ చేసిన రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి




తిమ్మాపూర్ మే 02 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం నిరుపేద ముస్లిం సోదరులకు ఇచ్చిన రంజాన్ కానుకను తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.... ఎంపీటీసీ వేల్పుల మమత, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె. మహేందర్ రావు, వార్డ్ సభ్యులు వడ్లకొండ అనిల్, నగునూరి బాపు, కళ్యాణం సత్యనారాయణ, నాయకులు రామంచ రామిరెడ్డి, వేల్పుల మల్లయ్య, మాధన వీరయ్య, విఆర్ఏ మొగిలి, జిపి సిబ్బంది అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలి

**ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి**



భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు): మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జక్కుల అనితారమేష్ యాదవ్, జడ్పీటీసీ వంగ రవి సూచించారు. సోమవారం మండలంలోని కొత్తకొండ, వంగరలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎంపీటీసీ కౌసల్య వీరారెడ్డి, మ్యాక లాజరస్, ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్, డిపిఎం ప్రకాష్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుక రాములు, ఉపాధ్యక్షులు కండే చక్రపాణి, ఎస్సి సెల్ అధ్యక్షులు కండే సంజీవ్, ఏపీఎం, సీసీలు, వివోఎలు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం డి-24 కాకతీయ కాలువలోనీ ఉన్న మట్టిని చెత్తను ఉపాధి హామీ పనివారితో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి చెదలు నారాయణ, పంచాయతీ సిబ్బంది ఉదయ్ వరంగల్ కు తరలి వెళ్ళిన సనత్ నగర్ కాంగ్రెస్ నాయకులు

# రాహుల్ గాంధీ సభ స్థల పరిశీలన



సికింద్రాబాద్ ఏప్రిల్ 02 (ప్రజామంటలు): ఈనెల 6 న హన్మకొండ ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్ నిర్వహించతలపెట్టిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు సోమవారం సనత్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళారు. ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వెళ్ళిన నాయకులు సభ స్థలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వరంగల్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య లు ఈసందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్ల గురించి వీరికి వివరించారు. రాహుల్ గాంధీ బహిరంగ సభకు రైతులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మర్రి శశిధర్ రెడ్డి, రాజయ్య, రాజేందర్ రెడ్డి లు కోరారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం రూ. 15,116



గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం ఇస్రాజపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిచబడుతున్న గ్రామ దేవత పోచమ్మ గుడి నిర్మాణం కొరకు గొల్లపల్లి వాస్తవ్యులు సామాజిక కార్యక్రమంలో ముందు ఉండే నల్ల రాజవ్వ-కీశే నల్ల రాజిరెడ్డి కుమారుడు నల్ల సతీష్ రెడ్డి-నీరజ దంపతులు రూ. 15,116 అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇస్రాజపల్లె సర్పంచ్ చిర్ర గంగాధర్ గ్రామ ప్రజల, భక్తుల తరుపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.



త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదనంద యోగీశ్వర్ల దివ్య ఆశీస్సులతో జనగామ పట్టణ పోలీసు స్టేషన్ లో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ -(త్రైత శకం-44) లను సి.ఐ. శ్రీనివాస్ యాదవ్, ఎస్.ఐ. అనిల్ కుమార్, ఎస్. ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ. జీనత్, ఎస్.ఐ. సాయిదివ్య ఆవిష్కరించారు. పాల్గొన్న త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ సభ్యుడు ఉపేందర్

# అందని జీతాలు, నడవని బ్రతుకులు

**ఆకలితోనే పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు**

**జీతాలు పెంచి పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని బి.ఎస్.పి. పార్టీ డిమాండ్**



భద్రాద్రి కొత్తగూడెం మే 02 (ప్రజామంటలు): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు దేవరకొండ నిర్మల మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 36 వేల ఐదు వందల మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఉండగా వారి రెక్కలు ముక్కలు అయ్యేటట్లుగా పని చేస్తున్న ప్రభుత్వం వారికి మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఆపిందని అన్నారు. అర్ధాకలితో అదే పని చేసుకుంటూ పోతున్న కార్మికులను చూసి చలించని రాష్ట్ర గ్రామపంచాయతీ శాఖ ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణ అని గొప్పలు చెప్పుకోవడం తప్ప పేదల బతుకులు ఏమీ మారలేదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అని అంటూ ఉన్న అలాంటిది అమలు పరచకుండా గోడ్డు చాకిరి గ్రామ పంచాయతీ వర్కర్స్ తో చేయించి మూడు నెలల నుంచి జీతాలు ఆపటం ఏపాటి న్యాయం అని ఆమె అన్నారు. భగ భగ మండుతున్న ఎండల్లో సైతం వారితో పనులు చేయిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వారితో ఒక పూట చేయించి రాష్ట్రంలో పనిచేసే ప్రతి గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు వచ్చేసి 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల వారి అకౌంట్ లో జీతం పడేలాగా చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, నాగమణి, నాగులు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముంబై కమిషనర్ మారియా బయోపిక్

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి యాక్షన్ అండ్ కామెడీ సినిమాలకు పెట్టింది పేరు. ఓటీటీ కోసం ఇండియన్ పోలీస్ ఫోర్స్ అనె వెబ్ సిరీస్ను రోహిత్ శెట్టి డైరెక్ట్ చేయనున్న విషయం తెలిసిందే. తాజాగా రోహిత్ శెట్టి మరో సినిమాకు దర్శకత్వం వహించనున్నాడు. అది కూడా ముంబై ఎక్స్ పోలీస్ కమిషనర్ రాకేష్ మారియా బయోపిక్ను తెరకెక్కించనున్నాడు రోహిత్. రాకేష్ మారియా తన కెరీర్లో సాధించిన విజయం ఆధారంగా ఈ బయోపిక్ రూపుదిద్దుకోనుంది. ఈ బయోపిక్ను తెరకెక్కిస్తున్నట్లు రోహిత్ శెట్టి అధికారికికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రోహిత్ శెట్టి మాట్లాడుతూ 'రాకేష్ మారియా తన 36 ఏళ్ల అద్భుతమైన ఉద్యోగ ప్రయాణంలో ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఆయన 1993 ముంబైలో జరిగిన పేలుళ్ల నుంచి అండర్ వరల్డ్ ముప్పు, 2008లోని 26/11 ముంబై ఉగ్రదాడుల వరకు ఎన్నో చూశారు. నిజ జీవితంలోని ఈ సూపర్? కాప్? ధైర్య, సాహసాల ప్రయాణాన్ని తెరపైకి తీసుకురావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.' అని తెలిపారు. 1993లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్గా (ట్రాఫిక్) ఉన్న రాకేష్ మారియా ముంబై వరుస పేలుళ్ల కేసును ఛేదించారు. తర్వాత ముంబై పోలీస్ క్రైమ్ బ్రాంచ్కు డీసీపీగా, ఆ తర్వాత జాయింట్ కమిషనర్ గా మారారు. 2008లో 26/11 ముంబై దాడులను పరిశోధించే బాధ్యతను కూడా మారియాకు అప్పగించారు.



# శ్రీవిష్ణు భళా తందానానా

వాస్తవికతను ప్రతిబింబించే కథాంశాల్ని ఎంచుకుంటూ తెలుగు సినీరంగంలో హీరోగా వైవిధ్యతను చాటుకుంటున్నాడు శ్రీవిష్ణు. జయాపజయాలతో సంబంధంలేకుండా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకున్నాడు. ప్రస్తుతం ఈయన నటించిన లేటెస్ట్ చిత్రం 'భళా తందనాన'. చైతన్య దంటులూరి దర్శకడిగా పరిచయమవుతూ తెరకెక్కించిన ఈఈ చిత్రంపై ప్రేక్షకులలో మంచి అంచనాలే నెలకొన్నాయి. సోషల్ ఇష్యూస్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ పొలిటికల్ డ్రామా మే 6న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్ర బృందం ప్రమోషన్లను ప్రారంభించింది. తరచూ ఏదో ఒక అప్డేట్తో ప్రేక్షకులను పలకరిస్తుంది. తాజాగా ఈ చిత్రంలోని 'గ్రీన్ టీ' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. పెప్పీ నెంబర్ సాంగ్గా సాగుతున్న ఈ పాటను ప్రముఖ నటుడు పోసాని కృష్ణ మురళి ఆలపించాడు. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటను పోసానితో కలిసి పృథ్వీ చంద్ర, హారికా నారాయణ్ ఆలపించారు. మణిశర్మ స్వర పరిచిన ఈ పాట వెస్టర్న్ స్టైల్లో క్యాచీగా ఉంది. ఈ చిత్రాన్ని వారాహి చలన చిత్రం బ్యానర్పై రజనీ కొర్రాపాటి నిర్మించారు. శ్రీ విష్ణుకు జోడీగా కేథరీన్ థెరిస్సా హీరోయిన్గా నటించింది. కేజీఎఫ్ ఫేం గరుడ రామ్, పోసాని కృష్ణ మురళి కీలకపాత్రల్లో నటించారు.

# స్టార్ డమ్ దక్కించుకున్న కృతిశెట్టి



'ఉప్పెన' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది బెంగుళూరు భామ కృతి శెట్టి. ఈ ఒక్క సినిమా సక్సెస్తో అరడజను సినిమాలలో అవకాశాలు అందుకుంది. అదృష్టం కొద్దీ అమ్మడు నటించిన 'శ్యామ్ సింగ రాయ్', 'బంగార్రాజు' చిత్రాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకొని క్రేజీ హీరోయిన్గా మారింది. ప్రస్తుతం తన చేతిలో సుధీర్ బాబు - ఇంద్రగంటి మోహన కృష్ణ కాంబినేషన్లో వస్తున్న 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి', నితిన్ హీరోగా ఎం.ఎస్.రాజశేఖర్ రెడ్డి తెరకెక్కిస్తున్న 'మాచర్ల నియోజవర్గం', ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికి జంటగా నటిస్తున్న 'ది వారియర్' అనే ద్విభాషా చిత్రం ఉన్నాయి. ఇవి కాకుండా కోలీవుడ్ స్టార్ సూర్య హీరోగా విలక్షణ దర్శకుడు బాలా తెరకెక్కిస్తున్న తమిళ చిత్రంలో కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# వెయ్యికోట్ల క్లబ్లో కెజిఎఫ్-2

ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కేజీయఫ్ 2 హవా ఇంకా కొనసాగుతూనే ఉంది. యశ్ హీరోగా, ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఏప్రిల్ 14న థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చి, అంతే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి రోజే సూపర్ హిట్ టాక్ సంపాదించుకొని బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామిని సృష్టిస్తోంది. బాలీవుడ్లో అయితే ఏ సినిమాకు సాధ్యం కాని వసూళ్లను రాబట్టి చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటికే హిందీలో రూ.350 కోట్లకు పైగా రాబట్టి.. ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్గా నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో రికార్డును అందుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్లను వసూలు చేసింది. దంగల్, బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ తర్వాత రూ. వెయ్యికోట్ల క్లబ్లో చేరిన నాలుగో చిత్రంగా 'కేజీయఫ్ 2' నిలిచింది. ఇక టాలీవుడ్లోనూ కేజీయఫ్ 2 ఇంకా తగ్గలేదు. 15 రోజుల్లో ఈ చిత్రం 77.31 కోట్ల షేర్ని రాబట్టింది. ఓ డబ్బింగ్ సినిమా ఇంత కలెక్ట్ చేయడం ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డు రజనీకాంత్ 'రోబో' పేరిట ఉండేది.పూర్తి యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా సంజయ్ దత్, హీరోయిన్గా శ్రీనిధి నటించారు. రవీనా టాండన్, ప్రకాశ్ రాజ్, రావు రమేశ్ కీలక పాత్రలు పోషించారు.




# సర్కారు వారి పాట' థియేట్రికల్ ట్రైలర్

సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సర్కారు వారి పాట' థియేట్రికల్ ట్రైలర్ను మే 2న రిలీజ్ చేయబోతున్నారు. అయితే, తాజా సమాచారం మేరకు ఈ చిత్ర ట్రైలర్ను




రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన థియేటర్స్లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కీర్తి సురేశ్ హీరోయిన్గా నటించిన ఈ సినిమా మే 12న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జీఎంబీ ఎంటర్టైన్మెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్, 14 రీల్స్ ప్లస్ కలిసి భారీ బ్జడెట్తో నిర్మించాయి. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుంటడంతో ప్రమోషన్స్లో వేగం పెంచింది చిత్రబృందం. అందుకే, వరుసగా అప్డేట్స్ ఇస్తున్నారు. త్వరలో ట్రైలర్తో పాటు ఓ మాస్ సాంగ్ లిరికల్ వీడియోను కూడా వదలబోతున్నారు. కాగా, 'గీత గోవిందం', 'పోకిరి' చిత్రాలను కలిపితే ఎలా ఉంటుందో 'సర్కారు వారి పాట' అలా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఎస్ ఎస్ థమన్ సంగీత దర్శకుడు.

# వైవిధ్యమైన పాత్రల్లో విజయ్ సేతుపతి

ఒక వైపు స్టార్ హీరోగా కొనసాగుతూనే మరో వైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్ పాత్రల్లో కూడా నటిస్తూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపును సంపాదించికున్న నటుడు విజయ్ సేతుపతి. పాత్ర నచ్చితే చిన్న సినిమాల్లో కూడా నటించడానికి సిద్దంగా ఉండే అతికొద్ది మంది నటులలో ఈయన ఒకడు. ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. 'ఉప్పెన'లో ఈయన పండించిన విలనిజంకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. 'మాస్టర్'లో కూడా ఈయన విలనిజంకు మంచి మార్కులు పడ్డాయి. ఈ క్రమంలో విజయ్ సేతుపతి ముచ్చటగా మూడో సారి విలన్ పాత్రలో నటించబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. నయనతార బాయ్ఫ్రెండ్ విఘ్నేష్ శివన్, అజిత్తో ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. రాక్ స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో నటించడానికి మేకర్స్ విజయ్ను సంప్రదించారట. పాత్ర నచ్చడంతో విజయ్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా నటించిన 'కణ్మణి రాంబో ఖతిజా' తాజాగా విడుదలై మంచి విజయం సాధించింది. ప్రస్తుతం ఈయన కమల్ హాసన్ హీరోగా నటిస్తున్న 'విక్రమ్' సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నాడు.




PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com